# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 30, సెప్టెంబర్ 2024 — 16 పేజీలు


## రాజన్నను దర్శించుకున్న శృంగేరి పీఠం శిష్య బృందం



వేములవాడ, ప్రభాతవార్త: దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని ఆదివారం ఉభయ తెలుగు రాష్ట్రాల శృంగేరి పీఠం సంచాలకులు పసర్లపాటి బంగారయ్య శర్మ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

13లో...

# భారత సర్కారుకు బడుగు జీవుల జేజేలు

క్యాన్సర్ రోగికి రూ. 15లక్షల నగదు పథకం

నాలుగేళ్లలో ప్రచారలోపంతో..

తెలంగాణలో ఈ పథకం వినియోగించుకున్న వారు శూన్యం

రాష్ట్ర బీజేపీ నేతలపై.. రాష్ట్ర సర్కారుపై పేద ప్రజల పెదవి విరుపు

ఏపిలో 97మంది..

ఇప్పటికైనా పల్లెల్లో గడప గడపకు ప్రచారం చేపట్టాలి



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78ఏళ్లు గడిచినా ఏ ప్రభుత్వం కూడా రెక్కాడితే కానీ.. డొక్కాడని గరీబోళ్ల ఆరోగ్యం కోసం.. ఆలోచనలు చేసిన దాఖలాలు తక్కువ అని చెప్పాలి. అందులో క్యాన్సర్ వ్యాధి సోకి వారి ప్రాణాలను కాపాడాలని, భారత ప్రభుత్వం 2009లో హెల్త్ మినిస్టర్ క్యాన్సర్ పేషంట్ ఫండ్ పథకాన్ని ప్రవేశపెట్టి, వేలాది కోట్ల రూపాయల కేటియించి, లక్షలాది మందికి చికిత్స అందించి.. వారి ప్రాణాలు కాపాడిన భారత సర్కారుకు బడుగు జీవులు పల్లెల్లో.. పట్టణాల్లో జేజేలు కొడుతున్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. భారత దేశంలో గుండె జబ్బులు (గుండెపోటు, హార్ట్ ఎటాక్)తో అత్యధికంగా ప్రతియేట లక్షలాది మంది చనిపోతుంటే.. రెండోవ స్థానంలో పలు రకాల క్యాన్సర్ వ్యాధులు సోకి మృత్యువాత పడుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది.

2 లో..



2లో...

## రాష్ట్రంలో తొలిసారిగా అందుబాటులోకి ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సులు

కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త : కరీంగనర్ - హైదరాబాద్ (జేబీఎస్) మార్గంలో తిరిగే 35 బస్సులను రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో ఆదివారం ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడేపల్లి సత్యం, సంజయ్ కుమార్, కరీంనగర్ మేయర్ సునిల్‌రావు, కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పామ్, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి ఆయన కొత్త బస్సులో ప్రయాణించారు.

ఆర్టీసీ సిబ్బంది మంచిగా పనిచేస్తున్నారు

ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి పొన్నం, టీజీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్

## మానేరు వాగులో మూడు ఇసుక ట్రాక్టర్లు గల్లంతు



మానకొండూర్, ప్రభాతవార్త : మండలంలోని శ్రీనివాస్‌నగర్ గ్రామ మానేరు వాగులో మూడు ఇసుక ట్రాక్టర్లు శనివారం సాయంత్రం గల్లంతయినట్లు గ్రామస్థులు తెలిపారు.

9లో...

# అమ్మకానికి మహిళ సంఘం స్థలం

మూడు ఎకరాల భూమిని బేరం పెట్టిన సంఘ సభ్యులు

కొనుగోలుకు ముందుకు వచ్చిన మాజీ ప్రజాప్రతినిధి

అడ్డుకున్న గ్రామస్తులు

మండలంలో చర్చనీయాంశంగా మారిన ఘటన

కోనరావుపేట, ప్రభాతవార్త: మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలనే సంకల్పతో ప్రభుత్వం ఎన్నో సబ్సిడి పథకాలను అందిస్తుంది. బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీలకే రుణాలతో పాటు, వ్యాపారాలు చేసుకునేందుకు ప్రొత్సహించడంతో పాటు మహిళ సంఘాలను బలోపేతం కోసం ఎప్పటికప్పుడు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుంది. అందులో భాగంగా కోనరావుపేట మండల కేంద్రంలో మహిళ సంఘాలు అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయి. కానీ కొద్ది రోజులుగా మహిళ సంఘంకు చెందిన 3 ఎకరాల 10 గుంటల భూమిని కొందరు విక్రయించేందుకు కుట్రలు పన్నుతున్నట్లు తెలిసింది.



2 లో..

# భారత సర్కారుకు.. బడుగు జీవుల జేజేలు





మొదటి పేజి తరువాయి...

ఈ రోగం ధనవంతులు మొదలుకుని, బుక్కెడు బువ్వలేని నిరుపేదల వరకు అన్ని వర్గాల ప్రజలకు సోకుతుందని దేశ ఆరోగ్య శాఖ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసు ంది. ధనవంతులు క్యాన్సర్ వ్యాధి చికిత్సను మొదటి దశలోనే గుర్తించి, డబ్బు ఖర్చు చేసి, కొంత కాలం వరకు జీవించగల్గుతున్నారు. పేద, మధ్య తరగతి ప్రజలు వారికి సోకిన క్యాన్సర్ వ్యాధిని నిర్ధారణ చేసే సమయానికే సమయం దాటిపోయి.. మూడో దశ దాటిపోతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. అత్యంత ఖరీదైన ఈ క్యాన్సర్ వ్యాధి చికిత్స కోసం దేశంలోని పేద ప్రజలను కాపాడడానికి భారత ఎన్‌డిఏ ప్రభుత్వం క్యాన్సర్ పేషంట్ ఫండ్ పథకాన్ని ప్రైమ్ మినిస్టర్ శాఖ ద్వారా అమలు చేస్తుంది. తెలుగు రాష్ట్రాలలో క్యాన్సర్ చికిత్సకు అయ్యే ఖర్చును భరించేవారు లేక ఇప్పటికే లక్షలాది మంది క్యాన్సర్ రోగంతో అసువులు బాసారు. ఈ దుస్థితిని చూసిన కేంద్ర ప్రభుత్వం దారిద్రరేఖకు దిగువన ఉన్న రేషన్ కార్డులు కల్గిన వారికి ప్రైమ్ మినిస్టర్ నేషనల్ ఫండ్ పథకం నుండి 15లక్షల రూపాయలు చికిత్స చేసుకుంటున్న రోగికి ఆసుపత్రిలోని సూపరిండెంట్‌కు ఏకకాలంలో అందిజేస్తుంది. ఉత్తర భారతంలోని అనేక రాష్ట్రాలు ఈ పథకాన్ని నాలుగేళ్లుగా సద్వినియోగం చేసుకుంటున్నాయి.

దక్షిణ భారతదేశంలో గుజరాత్, కేరళ, తమిళనాడు రాష్ట్రాలు సద్వినియోగం చేసుకోగా.. మన పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 97మంది ఈ ఫథకాన్ని సద్వినియోగం చేసుకుని, ప్రాణాల నుండి బయటపడ్డారు. దురదృష్టవశాత్తు తెలంగాణ రాష్ట్రంలో ఇక్కడి భారతీయ జనతా పార్టీ నాయకులు కానీ, ఇక్కడి పాలక ప్రభుత్వాలు కానీ.. పేద ప్రజల గడపకు ఈ పథకం గురించి సమాచారం అందించలేక పోవడంతో గడిచిన నాలుగేళ్లలో ఒక్క పేద క్యాన్సర్ రోగి దరఖాస్తు చేసుకోలేదంటే.. మన పాలకుల, మన నేతల, మన అధికారుల అలసత్వం అని చెప్పక తప్పదు. కేంద్ర ఫ్రభుత్వ ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ పర్యవేక్షణలో ఈ పథకం దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నారు. ఈ పథకం కోసం దేశ వ్యాప్తంగా 27 రీజనల్ క్యాన్సర్ సెంటర్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి, పేద ప్రజల ప్రాణాలను క్యాన్సర్ మహమ్మరి నుండి కాపాడుతుండడంతో భారత ప్రభుత్వానికి దేశ ప్రజలు జేజేలు కొడుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో స్కిన్ క్యాన్సర్, బోన్ క్యాన్సర్, లంగ్ క్యాన్సర్, గొంతు క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, బ్లడ్ క్యాన్సర్‌లతో 2022 వరకు సుమారు 27వేల 339 మంది మృత్యువాత పడ్డారని కేంద్ర మంత్రిత్వ శాఖ ఒక నివేదికలో వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్‌లో 2022 వరకు సుమారు 40వేల 307 మంది క్యాన్సర్ వ్యాధితో మృతి చెందినట్లు ఒక నివేదికలో పేర్కొన్నారు. మన రాష్ట్రంలో క్యాన్సర్ వ్యాది సోకిన రోగులు ఇప్పటికి సుమారు లక్ష 27వేల మంది హైద్రాబాద్‌లోని బస్వాతారకం క్యాన్సర్ ఆసుపత్రి, నిమ్స్ (నిజాం ఇన్సిస్ట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్)తో పాటు ప్రైవేట్ కార్పోరేట్ ఆసుపత్రి ఓమెగా ఆసుపత్రిలో ప్రతినిత్యం వందలాది మంది రోగులకు వైద్య పరీక్షలలో క్యాన్సర్ సోకినట్లు వైద్య నిపుణులు ఆందోళన చెందుతున్నారు. భారత ప్రభుత్వం పేదలకు అందిస్తున్న క్యాన్సర్ ప్రైమ్ మినిస్టర్ ఫండ్ పథకానికి చికిత్సల కోసం రేడియేషన్, యాంటీ క్యాన్సర్ కిమోథెరఫీ, బోన్ మ్యారోట్రాన్స్‌ప్లాంటేషన్, రోగ నిర్ధారణ పరీక్షలు, క్యాన్సర్ గడ్డల ఆపరేషన్‌ల చికిత్స కోసం రేషన్ కార్డులు, ఆధార్ కార్డుల ధృవీకరణ పత్రాలతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుంది. రీజనల్ క్యాన్సర్ సెంటర్‌లలో రోగ నిర్ధారణ జరిగిన తర్వాతే పథకాన్ని అమలు చేస్తారు. ముందస్తుగా రెండు లక్షల రూపాయలు మంజూరు చేస్తారు. రీలిఫ్ ఫండ్ నుండి పొందిన మొత్తాన్ని హెల్త్ మినిస్టర్ క్యాన్సర్ ఫేషంట్ ఫండ్ నుండి మంజూరు అయిన మొత్తాన్ని కోత విధించి మిగిలిన మొత్తాన్ని క్యాన్సర్ చికిత్సకు మంజూరు చేస్తారు. ఆయుష్మాన్ భారత్ లాంటి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్యభీమా పథకం ఇందుకు వర్తించదు. దీనితో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులు ఈ పథకంకు అర్హులు కారు. క్యాన్సర్ పేషంట్లకు మొదట రోగ నిర్ధారణ పరీక్షకు రెండు లక్షల రూపాయలు మంజూరు చేస్తారు. అంతకంటే ఎక్కువ మొత్తం చికిత్సకు అవసరమైతే.. భారత ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోవాలి. కేంద్రం ఈ దరఖాస్తును పరిశీలించి, భాదితుని ఆరోగ్య పరిస్థితి అధ్యాయనం చేసిన తర్వాత గరిష్టంగా 15లక్షల రూపాయల వరకు కేంద్ర ప్రభుత్వం క్యాన్సర్ రోగి ఆర్థిక సహాయం అందజేస్తుంది. దరఖాస్తులను పరిశీలించిన నెల రోజుల్లోనే రోగి చికిత్సకు డబ్బు మంజూరు చేస్తారని తెలిపింది. దరఖాస్తు చేసుకునే విధానం మెయిన్. ఎంఓహెచ్‌ఎఫ్‌బడ్ల్యూ. జీవోవి.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు ఫారంను డౌన్‌లోడ్ చేసుకుని ఆ శాఖ అధికారులు అడిగిన వివరాలను అందులో పూర్తిగా నింపాలని, రోగి చికిత్స పొందుతున్న ఆసుపత్రి పేరు, సూపరిండెంట్ లేదా ఆసుపత్రి హెచ్‌వోడి సంతకంతో పాటు ఆసుపత్రి స్టాంప్ తీసుకోవాలని, పూర్తి చేసిన దరఖాస్తును న్యూడిల్లీలోని ప్రధానమంత్రి కార్యాలయంలో గల సెక్షన్ ఆఫీసర్, గ్రాంట్ సెక్షన్, మినిస్టరీ ఆఫ్ హెల్త్ ఆండ్ ఫ్యామిలీ వెల్‌ఫేర్ రూం నెంబర్ 541, ఎ-వింగ్, నార్మిన్ భవన్, న్యూడిల్లీ-110011 పేరిట పంపించాలని భారత ప్రభుత్వం కోరుతుంది.

**రాష్ట్ర నేతలపై.. పేద ప్రజల పెదవి విరుపు..** భారత ప్రభుత్వం దేశంలో నిరుపేదలు మరింత పేదలుగా చితికిపోతున్నారంటే.. కేవలం విద్య, వైద్యం వల్లనే పేదల బతుకులు రోడ్డున పడుతున్నాయని ఆర్థిక నిపుణులు వెల్లడిస్తున్నారు. దేశంలో గత 10 సంవత్సరాలుగా బిజెపి దాని మిత్ర పక్షాలతో కలిసి ఏర్పడిన ఎన్‌డిఏ ప్రభుత్వం గరిబోళ్లు క్యాన్సర్ వ్యాధిన పడితే వారికి 15లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించేందుకు ఇంత గొప్ప పథకం ప్రవేశపెడితే, ఈ రాష్ట్రం నుండి కేంద్ర ప్రభుత్వంలో విధులు నిర్వర్తిస్తున్న మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఇక్కడి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, బిజెపి పార్టీ నాయకులు ఈ పథకాన్ని ఎందుకు గరిబోళ్ల చెంతకు తీసుకెళ్లలేక పోయారో..? గరిబోళ్ల చెంతకు తీసుకెళ్తే.. ఈ రాష్ట్రంలో బిజెపి పార్టీకి ప్రజలు మరింత చేరువయ్యే వారని విశ్లేషకులు భావిస్తున్నారు. భారతీయ జనతా పార్టీ నేతలతో పాటు ఈ రాష్ట్రంలో నిన్న మొన్నటి వరకు పాలన కొనసాగించిన బిఆర్ఎస్ పార్టీ నేతలు నాటి వారి ప్రభుత్వం, ఇప్పుడు కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దేశ స్వాతంత్ర్య చరిత్రలో పేదోళ్లకు వచ్చే.. క్యాన్సర్ మహమ్మరి రోగం నుండి వారి ప్రాణాలను రక్షించేందుకు భారత ప్రభుత్వం ఇస్తున్న 15లక్షల రూపాయలను ఈ రాష్ట్రంలో క్యాన్సర్ భారినపడి చికిత్స పొందుతున్న రేషన్ కార్డులు కల్గిన నిరుపేదల కోసం రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం కనివిని ఎరగని రీతిలో రాష్ట్ర వ్యాప్తంగా అధికార యంత్రాంగ ఘనంతో గడప గడపకు క్యాన్సర్ వ్యాధి చికిత్సపై పేదలకు అందనున్న ఆర్థిక సహాకారంపై తీవ్ర స్థాయిలో ప్రచారం చేసి, వారిలో అవగాహన, ఆత్మస్థైర్యం కల్పించాలని వైద్య వర్గాలు, మేధావి వర్గాలు రాజకీయ విశ్లేషకులు డిమాండ్ చేస్తున్నాయి.

# అమ్మకానికి మహిళ సంఘం స్థలం

మొదటి పేజి తరువాయి...

అందులో భాగంగా కోనరావుపేట మండల కేంద్రంలో మహిళ సంఘాలు అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయి. కానీ కొద్ది రోజులుగా మహిళ సంఘంకు చెందిన 3 ఎకరాల 10 గుంటల భూమిని కొందరు విక్రయించేందుకు కుట్రలు పన్నుతున్నట్లు తెలిసింది. పదిహేన్నండ్ల క్రితం మహిళ సంఘ సభ్యులు రూ. 30 వేలతో ప్రస్తుతం స్త్రీశక్తి భవనం ముందు ఉన్న సర్వే నెంబర్ 328లో గల 3 ఎకరాల 10 గుంటల భూమిని కొనుగోలు చేపట్టారు. దీనికి అప్పటి పాలకవర్గంలోని ప్రతి వార్డు సభ్యుడు రూ.5 వేలు విరాళంగా ఇవ్వగా, రైతులు పండించిన వరి ధాన్యంను విక్రయించేందుకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకరాగ, ప్రతి క్వింటాళ్‌కు రూ.4 నుంచి రూ.8ల వరకు మహిళ సంఘ సభ్యులు వసూల్ చేశారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రం నిర్వహణ చేపట్టిగా వచ్చిన లాభాలు వచ్చిన డబ్బులతో భూమిని కొనుగోలు చేశారు. కాలక్రమేణ ఆ స్థలం పక్కన గిరిజన ఆశ్రమ పాఠశాల రావడం, ఆ భూమికి మార్కెట్‌లో అత్యధికంగా ధర పలకడంతో సంఘంలోని కొందరు సభ్యులు విక్రయించేందుకు కుట్ర పన్నారు. ఇదే అదునుగా గ్రామంలో విక్రయిస్తామని ప్రచారం చేశారు. విలువైనా భూమి కావడంతో మాజీ ప్రజాప్రతినిధి కొనుగోలు చేసేందుకు ముందుకు రావడంతో పాటు కొంత వరకు బయాన ఇచ్చినట్లు సమాచారం. ఈ విషయం కాస్త గ్రామస్తులకు తెలియడంతో ఆదివారం స్త్రీశక్తి భవనం ముందుకు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల,స్థానికులు, గ్రామ పంచాయతీ పాలకవర్గం భాగస్వామ్యంతో కొనుగోలు చేసిన భూమిని కొందరి స్వప్రయోజనాల కోసం అమ్మడం సరికాదన్నారు. అయినప్పటికి గ్రామానికి చెందిన ఉమ్మడి ఆస్తిని అమ్మేందుకు మహిళ సంఘ సభ్యలకు హక్కు లేదన్నారు. ఈ విషయమై స్థానిక తహసీల్దార్‌తో పాటు జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ భూమిని కొనుగోలు చేసేందుకు ముందుకు వచ్చిన వారు విరమించుకోవాలని, లేని పక్షంలో వారు తీవ్రంగా నష్టపోతారని స్థానికులు హెచ్చరించారు. అయితే మహిళ సంఘం భూమిని అమ్మడం విషయం మండలంలో చర్చనీయాంశంగా మారింది.







# రాష్ట్రంలో తొలిసారిగా అందుబాటులోకి ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సులు

మొదటి పేజి తరువాయి...

బస్సులోనే కరీంనగర్ 2 డిపోకు చేరుకొని అక్కడ ఎలక్ట్రిక్ బస్సుల కోసం ఏర్పాటు చేసిన చార్జింగ్ స్టేషన్ పొన్నం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే తొలిసారిగా ప్రవేశపెడుతున్న ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సులను కరీంనగర్‌కు కేటాయించినందుకు ఆర్టీసీ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు. ప్రస్తుతం 35 బస్సులు అందుబాటులోకి వచ్చాయన్నారు. త్వరలోనే మరో 39 ఎలక్ట్రిక్ బస్సులను సంస్థ వాడకంలోకి తెస్తుందని తెలిపారు. కరీంనగర్‌తో పాటు నిజామాబాద్‌కు 67, వరంగల్ 86, సూర్యాపేటకు 52, నల్లగొండకు 65, హైదరాబాద్‌కు 74 ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. కాలుష్యరహిత సమాజం కోసం హైదరాబాద్ ఓఆర్ఆర్ లోపల ఎలక్ట్రిక్ బస్సులను నడపాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల నేపథ్యంలో దశలవారీగా 2400 బస్సులను కొనుగోలు చేసేందుకు సంస్థ కసరత్తు చేస్తోందన్నారు. మహలక్ష్మి పథకం వల్ల బస్సులకు విపరీతంగా డిమాండ్ పెరిగిందన్నారు. రద్దీకి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ గ్రాంట్స్ ద్వారా కొత్త బస్సుల కొనుగోలుకు టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం ప్లాన్ చేస్తోందని చెప్పారు. కొత్త బస్సులకు సరిపడా ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తామని ఇప్పటికే 3035 పోస్టుల నియామక ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులను కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఆ మేరకు మెప్మాతో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు. 2013 బాండ్లకు సంబంధించిన డబ్బును కండక్టర్లు సంస్థ చెల్లించిందని, మిగిలిన బకాయిలను దసరాలోగా మిగతా ఉద్యోగుల ఖాతాలో జమ చేస్తామని చెప్పారు. ఆర్టీసీ ఉద్యోగుల విషయంలో సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయసహకారాలు అందిస్తోందని స్పష్టం చేశారు. అనంతరం టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ అత్యాధునిక హంగులతో అందుబాటులోకి తీసుకువస్తోన్న ఈ బస్సులు ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణ అనుభూతిని కలిస్తాయని అన్నారు. వచ్చేఏడాది మార్చి చివరి నాటికి జిల్లాల్లో 500 ఎలక్ట్రిక్ బస్సులను సంస్థ అందుబాటులోకి తీసుకువస్తోందని తెలిపారు. రాబోయే కాలంలో హైదరాబాద్‌తో సహా అన్ని జిల్లాల్లోనూ ఎలక్ట్రిక్ బస్సులను నడిపేలా యాజమాన్యం కసరత్తు చేస్తోందని చెప్పారు. ఈ ఎలక్ట్రిక్ బస్సులు నాన్‌స్టాఫ్‌గా నడుస్తాయని తక్కువ సమయంలోనే కరీంనగర్ నుంచి హైదరాబాద్‌కు చేరుకోవచ్చని అన్నారు. ఈ బస్సులను త్వరగా అందుబాటులోకి తీసుకువచ్చేందకు కృషి చేసిన జేబీఎం సంస్థను ఈ సందర్భంగా అభినందించారు. మహాలక్ష్మి పథకానికి మహిళల నుంచి అనూహ్యస్పందన వస్తోందన్నారు. 300 రోజుల్లో మహిళలకు 92 కోట్ల జీరో టికెట్లను సంస్థ జారీ చేసిందని, ఫలితంగా రూ. 3123 కోట్లను మహిళలు ఆదా చేసుకున్నారని వెల్లడించారు. కరీంనగర్ రీజజియన్ పరిధిలో 2.55 కోట్ల మహిళలు ఈ పథకాన్ని వినియోగించుకుని, రూ. 100 కోట్ల వరకు ఆదా చేసుకున్నారని పేర్కొన్నారు. ఈ పథకాన్ని ఆర్టీసీ ఉద్యోగులు సమర్థవంతంగా అమలు చేస్తున్నారని నిబద్దత అంకితభావంతో పనిచేస్తున్నారని చెప్పారు.

**ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సుల ప్రత్యేకతలలు ఆయన వివరించారు..** 12 మీటర్ల పొడవు గల ఈ ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సులు హైటెక్ హంగులతో అందుబాటులోకి వస్తున్నాయన్నారు. ఈ బస్సుల్లో ప్రయాణికులకు మెరుగైన, నాణ్యమైన సేవలను అందించే విధంగా అన్ని సౌకర్యాలను కల్పించామన్నారు. 41 సీట్ల సామర్థ్యంగల ఈ బస్సుల్లో మొబైల్ చార్జింగ్ సౌకర్యం ఉందన్నారు. బస్సులో లోపల 4 సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాటికి ఒక నెల రికార్డింగ్ బ్యాకప్ ఉందన్నారు. బస్సు రివేర్స్ చేసేందుకు వీలుగా రివర్స్ పార్కింగ్ అసిస్టెన్స్ కెమెరా కూడా ఉంటుందన్నారు. గమ్యస్థానాల వివరాలు కోసం బస్సులో ఎల్ఈడీ బోర్డులను ఏర్పాటు చేశామన్నారు. అగ్ని ప్రమాదాలను ముందుగానే గుర్తించి నివారించేందుకు ఫైర్ డిటెక్షన్ సప్రెషన్ సిస్టం (ఎఫ్‌డీఎస్ఎస్)ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ బస్సులకు ఒక్కసారి చార్జింగ్ చేస్తే 300 కిలోమీటర్ల దూరం వరకు ప్రయాణించవచ్చన్నారు. ఫుల్ చార్జింగ్‌కు రెండున్నర గంటల సమయం పడుతుందన్నారు. ప్రయాణీకుల భద్రత దృష్ట్యా వెహికిల్ ట్రాకింగ్ సిస్టంతో పాటు పానిక్ బటన్ సదుపాయం ఈ బస్సుల్లో ఉందన్నారు. ఈ కార్యక్రమలో ఆర్టీసీ కరీంనగర్ జోన్ ఈడీ మునిశేఖర్, సీఎం ఈ వెంకన్న, కరీంనగర్, ఆర్ఎం సుచరిత, జెబిఎం ప్రతినిధి చందన్ మిశ్రా, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి నదిలో యువకుడు గల్లంతు

### ప్రాణాలతో బయటపడ్డ మరో ఇద్దరు యువకులు

ధర్మపురి, ప్రభాతవార్త :

ధర్మపురి మండలం రాయపట్నం గ్రామంలో గల గోదావరి నదిలో స్నానం చేయడానికి వెళ్లిన ముగ్గురు యువకుల్లో ఓ యువకుడు గల్లంతు కాగా మరో ఇద్దరి యువకులు ప్రాణాలతో బయటపడ్డ సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన ప్రకారం ఇలా ఉన్నాయి. కరీంనగర్‌జిల్లా కేంద్రానికి చెందిన పవన్‌కుమార్, వినీత్, అక్షయ్‌లు గోదావరి స్నానం కోసం రాయపట్నం గ్రామానికి వచ్చారు. నదిలో దిగి కొంత దూరం వెళ్లారు. నదిలో వరద ఎక్కువగా ఉండడంతో నది ప్రవాహానికి కొట్టుకపోయారు. నది సమీపంలో ఉన్న జాలర్లు వారిని రక్షించేందుకు నదిలోకి దిగారు. వినీత్, అక్షయ్‌లను నదిలో నుండి బయటకు లాగి వారిని కాపాడారు. కాగా పవన్‌కుమార్‌ను రక్షించే అవకాశం లేకపోవడంతో నదిలోకి కొట్టుకపోయాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

## ఫోక్ సింగర్ సుద్దాల మల్లిక్‌తేజ వేధిస్తున్నాడంటూ మహిళా సింగర్ పోలీసులకు ఫిర్యాదు

**-కేసు నమోదు చేసిన పోలీసులు**

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఫోక్ సింగర్ సాంస్కృతిక సారధి ఉద్యోగి రైటర్ సుద్దాల మల్లిక్‌తేజ వేధిస్తున్నాడంటూ మహిళా సింగర్ శనివారం రాత్రి సుమారు పది గంటల సమయంలో జగిత్యాల పోలీస్ స్టేషన్‌లో మల్లిక్‌తేజ్‌పై బలత్కారం కేసు పెట్టింది మహిళా సింగర్. బాధితురాలు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రాష్ట్ర స్థాయి బాల్ బ్యాట్మింటన్ పోటీలకు ట్రినిటి విద్యార్థిని ఎంపిక

పెద్దపల్లి, ప్రభాతవార్త.



రాష్ట్ర స్థాయి బాల్ బ్యాట్మింటన్ పోటీలకు పెద్దపల్లిలోని ట్రినిటి కళాశాలకు చెందిన విద్యార్థిని తూముల నేహా ఎంపికయ్యింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి పోటీలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఆమె ఎంపికయ్యింది. ఈ మేరకు కామారెడ్డి జిల్లాలో వచ్చే నెల 4 నుంచి 6 వరకు జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని ట్రినిటి కళాశాల ప్రిన్సిపల్ ఓదెలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని అభినందించారు.

## ఏకగ్రీవంగా పెద్దపల్లి ప్రభుత్వ ఐటిఐ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఎన్నిక

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి ప్రభుత్వ ఐటిఐ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్‌కు 2024-26 సంవత్సరానికి గాను జరగాల్సిన ఎన్నికలకు ఎలాంటి నామినేషన్స్ రాని కారణంగా మెజారిటీ సభ్యులు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం అసోసియేషన్ సభ్యులందరూ సమష్టిగా చర్చించిన అనంతరం ఏకగ్రీవ తీర్మాణం అనంతరం అసోసియేషన్ జిల్లా కో ఆర్డినేటర్ అన్నడి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ప్రకటించారు. అధ్యక్షులుగా కొట్టే లక్ష్మయ్య, ఉపాధ్యక్షునిగా గుంటి కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా చింతపండు రాజమల్లు, సంయుక్త కార్యదర్శిగా అలుగువెల్లి కృష్ణా రెడ్డి, కోశాధికారిగా దిటీ సతీష్, కార్యవర్గ సభ్యులుగా ధరణి సతీష్, గోపు శ్రీనివాస్, ఏలువాక రమేష్, వేముల రాజమౌళి, గందు వెంకన్న, బండారి వెంకన్న, ఉనుకొండ సునీల్, వైద్యుల వెంకట రమణ, రాచూరి శ్రీకాంత్, ఎడవల్లి చంద్రారెడ్డి, వేముల నరేందర్ ఎన్నుకున్నారు. కాగా ఈ ఎన్నికకు ఎన్నికల ప్రత్యేకాధికారులుగా కొండబత్తుల ఆంజనేయులు, గంగుల చంద్రశేఖర్‌లు వ్యవహరించారు.

## లారీ ఓనర్స్ సమస్యలు పరిష్కరించాలి

**- అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అంజిరెడ్డి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.




రాష్ట్రంలో లారీ ఓనర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సి.అంజిరెడ్డి డిమాండ్ చేశారు. పెద్దపల్లి లారీ అసోసియేషన్ కార్యాలయంలో ఆదివారం రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో స్క్రాప్ పాలసీ, క్వార్టర్లీ టాక్స్ మాఫీ, సింగిల్ పర్మిట్, లోకల్ లారీలకు ఇన్సూరెన్స్ రుసుం తగ్గింపు, 15 ఏళ్ల దాటిన లారీలకు ఫిట్ నెస్ ఫీ తగ్గింపు, తదితర అంశాలపై చర్చించి ఏకగ్రీవంగా తీర్మాణించారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించే వరకు లారీ ఓనర్స్ ఐక్యంగా కదలి రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో అసోసియేషన్ ఛైర్మన్ రామినేని శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శి దుర్గా ప్రసాద్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, పెద్దపల్లి లారీ ఓనర్స్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ భారీ, కార్యదర్శి బూత్కూరి తిరుపతి, ఉపాధ్యక్షుడు పి.శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి ఎండి.జహంగీర్, కోశాధికారి ఎండి.అఫ్జల్, రాష్ట్ర, జిల్లా అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులున్నారు.

## మంచానికే పరిమితమైన ఆటో డ్రైవర్

**- నిరుపేద కావడంతో దీన స్థితిలో కుటుంబం**

**- వైద్య ఖర్చులకు సహాయం అందించాలని కుటుంబ సభ్యుల వేడుకోలు**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



రెక్కాడితే కానీ దొక్కాడని కుటుంబం వారిది. అనారోగ్య కారణంతో కుటుంబ పెద్ద మంచానికే పరిమితం కాగా ఆ కుటుంబం దీన స్థితిలో ఉంది. వివరాల్లోకి వెళ్తే... పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని చింతలవాడకు చెందిన ఆటో డ్రైవర్ మొహమ్మద్ ఖాజా మోహియొద్దీన్ అనారోగ్యంతో బాధ పడుతూ నడవలేని స్థితిలో మంచానికే పరిమితమయ్యాడు. వైద్య ఖర్చులకు దాదాపు 5లక్షల వరకు ఖరవుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు. నిరుపేద కుటుంబం కావడంతో వైద్య ఖర్చులకు తమ వద్ద అంత డబ్బు పెట్టే స్థోమత లేదని అతని భార్య ఆవేదన వ్యక్తం చేసింది. తన భర్త ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించేవాడని, ప్రస్తుతం అనారోగ్యంతో కుటుంబం వెళ్లదీయలేని దీనస్థితిలో ఉందని అన్నారు. నడుము కింద భాగంలో హిప్ రెప్లెస్మెంట్ చేయాలని, అప్పుడు నడవగలుగుతాడని డాక్టర్లు తెలిపారని, ఆపరేషన్‌కు 5లక్షలు ఖర్చవుతుందని, తమ దీనస్థితిని తెలుసుకొని ఎవరైనా దాతలు ముందుకు వచ్చి సహాయం అందించి, తమ కుటుంబాన్ని ఆదుకోవాలని వేడుకున్నారు. సహాయం చేయదలచిన వారు ఫోన్ పే, గూగుల్ పే నెంబర్ 9866569257కు సహాయం అందించాలని కోరారు.

## నేరాలు-దారుణాలు

### భూ వివాదంలో ఒకరిపై దాడి తీవ్ర గాయాలు

జగిత్యాల రూరల్, ప్రభాతవార్త :

జగిత్యాల మండలం రూరల్ గ్రామం కన్నాపూర్‌లో సిరిగిరి సాయిలును 46 సంవత్సరాలు గ్రామ పంచాయతీ నుండి కొత్తగా కనెక్షన్ తీసుకొని పైపు వేయడం కోసం కందకం తీస్తున్న సమయంలో వారి బామ్మర్ది గడ్డం జలపతి 44 సంవత్సరాలు అతని భార్య లక్ష్మి విచక్షణారహితంగా కంటిలో కారం చల్లి సాయిలు చేతిలో ఉన్న గడ్డపార తీసుకొని అతనిపై దాడి చేయడం జరిగింది. సాయిలు కొడుకు అంజి ఆపిన ఆగకుండా ఇష్టం వచ్చినట్లు వీపులో పిడి గుద్దులు గుద్దడంతో ప్రక్కటెముకలు విరిగి ప్రాణాపాయ స్థితిలో ప్రభుత్వ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై రూరల్ ఇన్స్పెక్టర్ సధాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## వేములవాడలో దారుణం

**- తండ్రిపై కొడుకు, కోడలు దాడి**

**- మృతి చెందిన తండ్రి మల్లయ్య**

**- హత్యకు ఆస్తి తగాదాలే కారణం**

వేములవాడ, ప్రభాతవార్త.





ఆస్తి తన పేరున రాయలేదని కక్షతో కన్న తండ్రిపై దాడి చేసి హత్య చేసిన సంఘటన వేములవాడలో ఆదివారం చోటు చేసుకుంది. వేములవాడ పట్టణంకు చెందిన మామిళ్ల మల్లయ్యకు ఇద్దరు భార్యలు. మొదటి భార్య కొడుకు ఆస్తి పంచి ఇవ్వాలని తండ్రితో తరుచూ గొడవలు అవుతూ కుల సంఘాలలో పంచాయతీలు జరిగాయి. రెండో భార్య ఆమె పిల్లలకు ఆస్తులు అన్ని ఇచ్చేస్తున్నాడని కక్ష పెంచుకున్న కుమారుడు ఆదివారం భార్య, ఇద్దరు స్నేహితులతో కలిసి మల్లయ్య ఇంటికి వచ్చి దాడి చేసి కాళ్లు చేతులు పట్టి పక్కకే ఉన్న గుంతలో ఎత్తేయడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిన మల్లయ్యను ఏరియా ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. మల్లయ్య భార్యకు కుడి చెవి దగ్గర గాయం కావడంతో ఆమెకు చికిత్స చేశారు. మృతుడు రెండో పెళ్లి చేసుకొని ఆమె దగ్గరే ఉంటున్నాడు. ఆమెకు ఇద్దరు ఆడ పిల్లలు ఒక కుమారుడు ఉన్నారు. మొదటి భార్యకు ఇద్దరు కొడుకులు ఒక కుమార్తె ఉన్నారు. ఆయన మృతి పట్ల కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. హత్య చేసిన నిందితులు పరారీలో ఉన్నారని పట్టణ సిఐ వీర ప్రసాద్ తెలిపారు. వారి కోసం ప్రత్యేక బృందం గాలిస్తున్నారని, త్వరలోనే పట్టుకొని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిస్తామని అన్నారు.

## మూడపల్లిలో ద్విచక్ర వాహనం చోరీ

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ముందు మరిగడ్డ గ్రామానికి చెందిన నేతికుంట శ్రీనివాస్ ప్యాషన్ ప్రో ద్విచక్ర వాహనం అపహరణకు గురైంది. టిఎస్ 02 ఇఎల్ 2088 అనే వాహనాన్ని ఆలయం ముందు నిలుపగా, గుర్తు తెలియని వ్యక్తులు వాహనాన్ని దొంగిలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చందుర్తి పోలీసులు తెలిపారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తాళ్ళపల్లి స్వామి గత తొమ్మిది రోజుల క్రితం తాటిచెట్టు ప్రమాదంలో మృతి చెందగా సమాచారం అందుకున్న బిజెపి నేత ఉడుత కుమార్ తన స్థానిక నేతలైన తిప్పని సమ్మయ్య, రాపర్తి సతీష్, జాన అరవింద్, పైడిపల్లి శ్రీనివాస్, రాపర్తి అనిల్, నాగపురి అరవింద్ లతో కలిసి ఆదివారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఉడుత కుమార్ 50 కిలోల బియ్యం అందజేశారు.



# నన్నపునేని రవికుమార్ దశదిన కర్మకు ప్రతినిధుల హాజరు

## మాజీ ఎమ్మెల్యేకు ప్రముఖుల ఆత్మీయ పరామర్శ


పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సోదరుడు నన్నపునేని రవికుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆదివారం ఆయన దశదిన కర్మకు వరంగల్ నలుమూలల నుంచి ప్రజాప్రతినిధులు, పత్రికా విలేకర్లు, నరేందర్ అభిమానులు, వివిధ సంఘాల సభ్యులు, ప్రముఖులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు వేల సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రవికుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. నివాళ్లర్పించిన వారిలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, స్వప్న, మాజీ చీఫ్‌విప్ వినయ్ భాస్కర్, మాజీ ఎంపి పసునూరి దయాకర్, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, నాగుర్ల వెంకన్న, కార్పొరేటర్లు మరుపల్లి రవి, ఉద్యమనేత నీలంరాజ్ కిశోర్, తూర్పు నియోజకవర్గ ప్రజలు, పెద్ద ఎత్తున హాజరై నరేందర్‌ను ఆత్మీయంగా పరామర్శించారు.





# పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటి నూతన పాలకమండలి భాధ్యతల స్వీకరణ



పరకాల,ప్రభాతవార్త:

పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటి నూతనంగా ఎన్నికైన పాలకవర్గం అధికారులు,రైతులతో సమన్వయంగా ముందుకు సాగి రైతుల సమస్యలను పరిష్కరించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు.నూతన పరకాల వ్యవసాయ మార్కెట్ పాలకమండలి భాద్యతల స్వీకరణ సందర్భంగా ఆదివారం పరకాల ఆర్టిసి బస్ డిపో నుండి వ్యవసాయ మార్కెట్ వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించిన భారీ బైక్ ర్యాలిలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి,భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొన్నారు.

మార్కెట్ పాలకవర్గ కమిటి పదవి భాద్యతల స్వీకరణ కార్యక్రమంలో ముఖ్య అతిదులుగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డితో పాటు భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, టిపిసిస ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య,పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామక్రిష్ణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల పార్టీ నాయకులు పాల్గొని ప్రసంగిస్తూ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి పాలకమండలి నిస్వార్ధంగా కృషిచేసి మార్కెట్ అభివృద్ధికి దోహదపడాలని కోరారు.మార్కెట్ అభివృద్ధికి త్వరలోనే వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహింస్తామని తెలిపారు.రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం అన్నారు.మార్కెట్ ఆవరణలో శిధిలావస్థలో ఉన్న గోదాములు పరిశీలించి తిరగి పునప్రారంబిచేలా చర్యలు తీసుకుంటామన్నారు.పరకాల మార్కెట్‌కు కోల్డ్ స్టోరేజీ, వ్యవసాయ ఆధారిత ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి వైపు యువత చూపు

గూడూరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

మానుకోట జిల్లాలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం విస్తృతంగా కొనసాగుతున్నదని, బిజెపిలో చేరేందుకు యువత ఉత్సాహంగా ఉన్నారని ఆ పార్టీ జిల్లా సభ్యత్వ ప్రముఖ్ చింతలపూడి భాస్కర్‌రెడ్డి అన్నారు. గూడూరు మండలంలో కొనసాగుతున్న పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ఆదివారం పరిశీలించారు. ప్రజలందరూ బిజెపిని స్వచ్ఛందంగా ఆహ్వానిస్తున్నారని, జిల్లాలో 50వేల సభ్యత్వ నమోదు లక్ష్యంగా పార్టీ ముందుకు సాగుతున్నదన్నారు. గ్రామగ్రామాన ప్రతి ఇంటికి వెళుతున్న పార్టీ కార్యకర్తలు సభ్యత్వ నమోదును విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో బిజెపి తెలంగాణాలో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. తొమ్మిది నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. తెలంగాణాలో కూడా ప్రజలు



మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. పార్టీ శ్రేణులతో కలిసి ఆయన పట్టణంలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మెరెడ్డి సురేందర్, మండల అధ్యక్షుడు గుండెబోయిన మల్లేష్, నాయకులు చెల్పూరి శ్రీశైలం, దోసపాటి శ్రీనివాస్, శ్రీనివాసచారి, గడ్డం శ్రీను పాల్గొన్నారు.

# నేడు డిజిటల్ ఎక్స్‌రే ప్రారంభించనున్న ఎమ్మెల్యే



గూడూరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

గూడూరు సిహెచ్‌సిలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన డిజిటల్ ఎక్స్‌రే యంత్రాన్ని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ ఈనెల 30న ప్రారంభించనున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి పక్క రాష్ట్రంలో విధులు నిర్వహిస్తున్న ఓ ఐఎఎస్ అధికారి చొరవతో దక్కన్ కెమికల్స్ వారు రూ.12.50 లక్షలు వెచ్చించి ఈ డిజిటల్ ఎక్స్‌రే విభాగానికి సంబంధించిన ప్రాసెసర్, మానిటర్ తదితరాలను సిహెచ్‌సికి ఇటీవల అందజేసారు. దానిని ఉపయోగంలోకి తెచ్చేందుకు తొలుత ట్రయల్‌రన్ నిర్వహించిన అనంతరం ఈనెల 30న ఈ యంత్రాన్ని లాంఛనంగా ప్రారంభించేందుకు ముహూర్తం ఖరారు చేసారు. కాగా మానుకోట ఎమ్మెల్యే మురళీనాయక్ చేతుల మీదుగా ఈ యంత్రాన్ని ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ వర్గాలు తెలిపాయి.

# బాధిత కుటుంబానికి చేయూత

తరిగొప్పుల, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :

తరిగొప్పుల మండలకేంద్రానికి చెందిన తల్లి కూతుర్లు రాధికా, స్పందన ఇటీవల ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈవిషయం తెలుసుకున్న కాంగ్రెస్‌పార్టీ మండల యువనాయకులు బైకాని బాలరాజ్ యాదవ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా ఆదివారం నిర్వహించిన దశదిన కార్యక్రమానికి గాను 50కేజీల బియ్యంను, సరిపడ నగదును సాయంగా అందచేశారు.

# శ్రీగోవిందరాజస్వామి ఆలయ రథసారధి అస్తమయం

## పరామర్శించి ఆలయ అర్చకులు

పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త



శ్రీగోవింద రాజ స్వామి దేవస్థానం రథసారధి ముదిరాజ్ కుల పెద్దలు వన్నాల పాపయ్య అనారోగ్యంతో శుక్రవారం అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న శ్రీ గోవింద రాజస్వామి దేవస్థాన ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం మాజీ కార్పొరేటర్ జారతి రమేష్, సీనియర్ నాయకులు మీసాల ప్రకాశ్‌లు వన్నాల పాపయ్య నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వన్నాల పాపయ్య గోవిందరాజ స్వామి రథోత్సవ సందర్భంగా అతను స్వామివారి సేవలో ఎంతోమంది యువకులతో రథాన్ని పురవీధుల గుండా ఎంతో విజయవంతంగా యాత్ర సాగేలా సహకరించే వాడని అన్నారు. అదేవిధంగా ముదిరాజ్‌ల కులపెద్దగా ఎంతోమందికి ఆదర్శంగా నిలిచి ఎన్నో సమస్యలు పరిష్కరించి ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందించే వారని అన్నారు. ఆయన అకాల మరణం చాలా బాధాకరమన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో నర్రా సత్యం, షాబోదు యోగి, తోట శ్యామ్, నరేష్, స్థానిక పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ గుడిలో శరన్నవరాత్రి ఉత్సవాలు

కేసముద్రం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త



మండలంలోని తావుర్యాతండాలో ఉన్న దుర్గామాత గుడిలో శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్, టిజిహెచ్‌సిఎల్ ఎస్‌ఇ ఎం చైతన్యకుమార్ తెలిపారు. ఈమేరకు ఆదివారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శరన్నవరాత్రి ఉత్సవాలు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ మానుకోట జిల్లాలోనే అతి పెద్ద దేవాలయంగా ఉన్న దుర్గమ్మ గుడి దేవాదాయశాఖ పరిధిలో కొనసాగుతున్నదని, ప్రతి సంవత్సరం ఈ గుడిలో శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్న క్రమంలో ఈ సంవత్సరం కూడా తొమ్మిది రోజుల పాటు ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా భక్తులు తరలివచ్చి ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రు, భూక్య నెహ్రు, రామచంద్రు, జాటోతు వెంకన్న, భూక్య యాకుబ్, భానోతు దేవా, భూక్య రమేష్, రెడ్యా, మోతీలాల్, మాంజా, శ్రీనివాస్, శివాజి, రాజు, లక్ష్మణ్, దశరథం పాల్గొన్నారు.

# కోడూరు శివకుమార్‌గౌడ్ ఆర్థికసాయం

బచ్చన్నపేట, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :



మండలంలోని కొన్నె గ్రామంలో వేముల సురేష్ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని కోడూరు శివకుమార్ గౌడ్ పరామర్శించారు. ఈసందర్భంగా శివకుమార్‌గౌడ్ కుటుంబ సభ్యులకు సురేష్ అంత్యక్రియల నిమిత్తం రూ.5వేలు ఆర్థికసాయం అందించారు. ఈకార్యక్రమంలో వేముల శ్రీనివాస్, కులకుంట్ల స్వామ,కోల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి మంత్రి సీతక్క సుముఖత

**సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్**

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ డిమాండ్ల పరిష్కారంకు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సముఖత వ్యక్తం చేశారని ఆ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ తెలిపారు.ఎమ్మెల్సీ కోదండరాం ఆధ్వర్యంలో టాస్కా రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహారావు,రాష్ట్ర ప్రతినిధులు రాష్ట్ర సంక్షేమ మంత్రి సీతక్కను హైదరాబాద్‌లో కలిసి డిమాండ్లను వివరించామన్నారు.వయోవృద్దులకు ప్రత్యేక శాఖ ఏర్పాటు,బడ్జెట్ కేటాయింపునకు, ప్రభుత్వమే హెల్ప్‌లైన్ నిర్వహించుటకు,సీనియర్ సిటిజెన్ భవనంకు హైదరాబాద్‌లో ప్రభుత్వ భూమి,నిర్మాణం,కోసం నిదులు కేటాయింపు, జిల్లా,డివిజన్,మున్సిపాలిటీ కేంద్రాల్లో ప్రభుత్వం తరపున డే కేర్ సెంటర్స్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ల పరిష్కారంకు మంత్రి సీతక్క సముఖత వ్యక్తం చేశారు.అలాగే వయోవృద్ధుల వికలాంగుల ట్రాన్స్‌జెండర్ల డైరెక్టర్ శైలజను కలిసి తమ డిమాండ్ల వినతిపత్రం సమర్పించారు.జగిత్యాల జిల్లాలో సంక్షేమ శాఖల పనితీరును జగిత్యాల జిల్లా సీనియర్‌సిటిజెన్స్ అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్‌ను అడుగగా ఆయన మంత్రికి డైరెక్టర్‌కు వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెల్ముల ప్రకాష్‌రావు,ఉపాధ్యక్షులు బొల్లం విజయ్,పిసి హన్మంత్‌రెడ్డి,ఎండి యాకూబ్, తదితరులు పాల్గొన్నారు.

# బీర్‌పూర్ మండల పద్మశాలి సేవా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలో అన్ని గ్రామాల పద్మశాలి సేవా సంఘాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు ఆధ్వర్యంలో పద్మశాలి సేవా సంఘం మండల నూతన కార్యవర్గాన్ని బీర్‌పూర్ గ్రామంలోని శ్రీలక్ష్మి నరసింహస్వామి ఆలయ ఆవరణలో పద్మశాలి అధ్యక్షులు ఉపాధ్యాక్షులు ప్రధాన కార్యదర్శులు సభ్యులు అంతా కలిసి ఏకగ్రీవంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.మండల పద్మశాలి సంఘ గౌరవ అధ్యక్షులుగా మెరుగు రాజేశం,అధ్యక్షులుగా ఆడెపు రవి,ప్రధాన కార్యదర్శిగా భోగ సత్తన్న,ఉపాధ్యాక్షులుగా చెట్‌పల్లి సత్యనారాయణ, ఎనగందుల చంద్రశేఖర్, కోశాధికారిగా మేర్గు గంగాధర్,వివిధ గ్రామాలకు చెందిన వారు గౌరవ సభ్యులుగా ఎన్నికైనారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ మండలంలో పద్మశాలీల ఉన్నతికి కృషి చేస్తామని,పద్మశాలి సంఘాల అభ్యున్నతికి పాటుపడుతామని పద్మశాలీలంతా ఐక్యంగా ఏకతాటిపై ఉండేలా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల పద్మశాలి కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత హక్కుల పోరాట సమితి జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా దళితుల హక్కుల పోరాట సమితి నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షులుగా మొగునూరి హనుమంతు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్,జిల్లా ఉపాధ్యాక్షులు రావర్ల సురేష్,రామిల్ల రాంబాబు,సంయుక్త కార్యదర్శిగా మంతెన రాజు,గోద రాజయ్య కోశాధికారిగా బొల్లె లక్ష్మిరాజం,కార్యవర్గ సభ్యులుగా ఇరుగురాల శ్రీనివాస్,సుంకె ప్రకాష్,మంతెన స్వామి,బరిగల సురేష్,చిలుముల మైసమ్మ,గుండు నారాయణ, లింగంపల్లి లక్ష్మణ్,ప్రత్యేక ఆహ్వానితులుగా కొండ రాజయ్య,శ్రీను తదితరులు పాల్గొన్నారు.జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ మాట్లాడుతూ ప్రైవేట్ రంగాలలో దళితులకు రిజర్వేషన్ కల్పించాలని పెండింగ్‌లో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ రుణాలను మంజూరు చేయాలని అంబేద్కర్ అభయ హస్తాన్ని వెంటనే ప్రారంభించాలని సమస్యల పరిష్కారం కోసం దళిత హక్కుల పోరాట సమితి పక్షాన తన



శాయశక్తులు కృషి చేస్తానని అన్నారు.నిరంతరం ప్రభుత్వ ప్రజా వ్యతిరేక సమస్యలపై పోరాడుతామన్నారు.

# జిల్లా మీసేవా అసోసియేషన్ సర్వసభ్య సమావేశం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం జిల్లా మీసేవా అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.జిల్లాలోని మీసేవా ఆపరేటర్లు పాల్గొన్నారు.పలు సమస్యలపై చర్చించుకున్నారు.నూతన సర్వీసుల గురించి,కమీషన్ పెంపు గురించి,మీసేవా కేంద్రాల ఉచిత విద్యుత్,ఉచిత ఇంటర్నెట్ కనెక్షన్,పలు విషయాల గురించి చర్చించుకున్నారు.మీసేవా ల సమస్యల గురించిపై అధికారులకు విన్నవిస్తామని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎలిగేటి శివకృష్ణ,ఉపాధ్యాక్షులు గూడ రమేష్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి జోగినపల్లి

# 11 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పావని కంటి ఆసుపత్రిలో ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన 11 మంది నిరుపేదలకు ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్. అనంతరం వారికి ఉచిత మందులు,కంటి అద్దాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డా.విజయ్,స్వామిరెడ్డి,ఆసుపత్రి సిబ్బంది,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీదుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

శ్రీదుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను కలిసిన జగిత్యాల స్వర్ణకార సంఘం సభ్యులు దుర్గా భవాని సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీదుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలు ఆహ్వాన కరపత్రాన్ని ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు కత్రోజ్ గిరి,అనిల్,శాస్త్రి,రవి, గోపి, లక్ష్మణ్,రవి,వేణు,రమేష్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త

## రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు జ్యోతి హైస్కూల్ విద్యార్థిని

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీకి చెందిన 9వ తరగతి విద్యార్థిని కె.శ్రీనిధి ఈనెల 28నర కరీంనగర్‌లో జరిగిన 68వ ఎస్‌జిఎఫ్ఐ జోనల్ స్థాయి ఫుట్ బాల్ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి వచ్చే నెల 3వ తేది నుండి 5వ తేది వరకు మెదక్‌లోని ఇందిరాగాంధీ స్టేడియంలో జరిగే 68వ రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ఐ ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక కావడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరి చరణ్‌రావు విద్యార్థిని అభినందించి,రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బియ్యాల హరిచరణ్ రావు,శ్రీధర్ రావు,మౌనికరావు,అజిత,రజిత,ఉపాధ్యాయ బృందం,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలో విద్యార్థులకు పథకాలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



ఓపెన్ నేషనల్ కరాటే చాంపియన్ షిప్ 2024 పోటీల్లో కటాస్,స్పారింగ్ అంశాలలో విశేష ప్రతిభ కనబరిచి పథకాలు చేసుకున్నారు.జగిత్యాల చెందిన పి.శ్రీజ గోల్డ్ మెడల్,ప్రవీణ్ కుమార్,సిల్వర్ మెడల్,సంతోష్‌కుమార్ బ్రాంచ్ మెడల్,అరుణ్‌కుమార్ బ్రాంచ్ మేడం కైవసం చేసుకున్నారు.పథకాలు సాధించిన విద్యార్థులను షోటోకన్ జపాన్ కరాటే దో ఇండియా స్టేట్ ప్రెసిడెంట్ రచ్చ శ్రీనుబాబు,కోచ్ ఆరుముళ్ల పవన్ అభినందించారు.

## దుర్గాభవాని శరన్నవరాత్రోత్సవం కరపత్రం ఆవిష్కరణ

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని శ్రీరాములపల్లిలో శ్రీదుర్గా భవాని ఆలయంలో నిర్వహించే శరన్నవరాత్రోత్సవాల కరపత్రం ఆవిష్కరించిన ఆలయ కమిటీ,ఉత్సవ కమిటీ సభ్యులు,ముందుగా ఆలయ అర్చకులు రమా సత్యనారాయణ కరపత్రాన్ని అమ్మవారి వద్ద ఉంచి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తుల సమక్షంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉత్సవాలు గ్రామస్తుల సహకారంతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని ఈ సంవత్సర కూడా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఉత్సవాలలో పాల్గొని ఆశీస్సులు పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీదుర్గాభవాని ఆలయ కమిటీ ఉత్సవ కమిటీ సభ్యులు,దీక్షా పరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌కు "డాక్టరేట్" ప్రదానం

**మెట్‌పల్లి అర్బన్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :**

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కే.వేంకయ్యకు అమెరికా కేంద్ర విశ్వవిద్యాలయం (యూనివర్సిటీ ఆఫ్ సెంట్రల్ అమెరికా) ప్రదానం చేసిన గౌరవ డాక్టరేట్ అవార్డును కరీంనగర్ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర (ఎస్ఆర్ఆర్ అటానమస్) కళాశాల ప్రస్తుత తెలుగు విభాగం అధిపతి డాక్టర్ బూర్ల చంద్రశేఖర్ ఆదివారం రోజున పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దాదాపు గత 34 సంవత్సరాల నుంచి కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విద్యార్థులకు అనేక రకాల సేవలను అందించారని, దాంతో సెంట్రల్ అమెరికా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ అవార్డును ప్రదానం చేసిందని అన్నారు. ఆయన విద్యార్థులు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, డిల్లీ తదితర రాష్ట్రాలతో పాటు గల్ఫ్ దేశాల్లో గల వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్నారని, దాంతో ఆయనకు విద్యారంగంలో మంచి పేరు, ప్రతిష్టలు ఉన్నాయని విచారించారు. భవిష్యత్తులో మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ కే. వేంకయ్యకు మం చి రోజులు రా వాలని మనసారా కోరు కుంటున్నట్లు డాక్టర్ బూర్ల చంద్రశేఖర్ ఆశా భావం వ్యక్తం చేశారు. డాక్టర్ బూర్ల చంద్రశేఖర్ చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్



అవార్డును అందుకోవడం తన పూర్వ జన్మ సుకృతమని, ఈ సంఘటనను జీవితంలో ఎన్నటికీ మరిచిపోలేనని అవార్డు గ్రహీత డాక్టర్ కే.వేంకయ్య ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ కో ఆర్డినేటర్ మరియు ఇంగ్లీష్ సహాయ అచార్యులు బిల్ల రాజేందర్, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ సహాయకులు ఎం.గంగాధర్, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఛలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయండి

## - సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి ముత్యంరావు

**మంథని రూరల్ - ప్రభాతవార్త**

మున్సిపల్ కార్మికుల సమస్యల సాదనకోసం ఈనెల 30న చలో కలెక్ట రేట్ కార్యక్రమాని్న చేపట్టడం జరిగిందని దీనిని కార్మికులందరు పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి ఎరవెల్లి ముత్యం రావు కోరారు. ఆదివారం మంథని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జనరల్‌బాడీ సమావేశానికి ఆయన ముఖ్యఅథితిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా మున్సిపల్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని కనీసవేతనం రూ.26వేలు అమలు చేయాలని స్థానిక సమస్యలైన ముఖ్యమంత్రి ప్రకటించిన వెయ్యి రూపాయల వేతనాన్ని మంథని మున్సిపాలిటిలో అమలు చేయాలన్నారు. ఎన్ఎంఆర్ కార్మికులను కాంట్రాక్టు పద్దతిలో విలీనం చేయాలని పెండింగ్‌లో ఉన్న సబ్బులు, నూనెలు, చెప్పులతో పాటు బట్టలు కూలీ డబ్బులు ఇవ్వాలని అదేవిధంగా మున్సిపల్



కార్మికుల పలు సమస్యల కోసం ఈనెల 30న చేపట్టిన ఛలో కలెక్టరేట్‌ను కార్మికులందరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార ్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అద్యక్షుడు ఆర్ల సందీప్, కార్మికులు చిప్పకుర్తి చందు, ఎరవెల్లి రాజయ్య, సింగారపు గట్టయ్య, రాజయ్య, బాగ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మోడల్ స్కూల్స్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర సెక్రెటరీగా భోగ సురేంధర్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**



తెలంగాణ మోడల్ స్కూల్స్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర సెక్రెటరీగా భోగ సురేంధర్ ఎన్నికయ్యారు. గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి నాయకత్వంలో గార్లపాటి ఉమాకర్‌రెడ్డి ,డా.పర్వతి సత్యనారాయణ నేతృత్వంలో నిర్వహించ బడుతున్న పిఆర్టీయు తెలంగాణకు అనుబంధంగా తెలంగాణ మోడల్ స్కూల్ ఉపాద్యాయుల ఐక్యతతో ఆవిర్భవించిన తెలంగాణ మోడల్ స్కూల్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర సెక్రెటరీగా బోగ సురేందర్ ఎన్నుకోబడ్డారు.ఈ సందర్బంగా ఎన్నికకు సహకరించిన స్టేట్ ప్రెసిడెంట్ రాజు జాదవ్,రాష్ట్రనాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు సహకార సంఘం సర్వసభ్య సమావేశం

**మంథని రూరల్ - ప్రభాతవార్త**

మంథని ప్రాథమిక సహకార సంఘం సర్వసభ్య సమావేశం నేడు సంఘం కార్యాలయం భవనంలో నిర్వహించ బడుతుందని పిఏసిఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశంలో సంఘం జమాఖర్చులు అంచనా బడ్జెట్, ఇతర అంశాలపైన చర్చించి తీర్మాణించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సర్వసభ ్య సమావేశానికి సంఘం పాలకవర్గం సభ్యులు, సంఘ సభ్యులు, రైతులు మండలంలోని ప్రజాప్రతినిధులు, వివిద శాఖల అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## వాసవి వినతి క్లబ్ గెలాక్సీ జనగామకు అవార్డుల పంట

**జనగామ టౌన్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :**

సికింద్రాబాద్ తాజ్ మహల్‌హోటల్‌లో ఆదివారం జరిగిన వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ రీజియన్ కాన్ఫరెన్స్‌లో వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో సంవత్సరం పాటుచేసిన సేవలను గుర్తించి బ్లడ్ డొనేషన్, ప్లాంటేసన్, డాన్ టు డేస్‌ప్రోగ్రాం సీడ్ బాల్స్ ఇంకా ఇతర కార్యక్రమాలను జనగామలోనిర్వహించినందుకు గాను రానిసుబోదోత్సవం ప్రోగ్రాంలో అవార్డులను అందచేశారు. ఈసందర్భంగా ప్రెసిడెంట్ పూసనాల శ్రీవల్లి, గాదె పావని, బజ్జూరి పావని లను రీజియన్‌చైర్మన్ సుబోధ గుప్తా, విట్యాల రమేష్, భానూరి నరసింహులు, మహంకాళి ఉమామహేశ్వర్ గుప్తా, గందే వేణు, ఐత శ్రీకాంత్ అభినందించారు.

## రాష్ట్ర స్థాయి జానపద నృత్య పోటీలకు వావిలాల విద్యార్థులు

**జనగామ టౌన్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :**

జనగామ జిల్లాకేంద్రంలోని ఏకశిల బీఈడీ కళాశాలలో విద్యాశాఖ ఎస్సీఈ ఆర్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జిల్లాస్థాయి జానపద నృత్య పోటీలలో పాలకుర్తి మండలానికి చెందిన జడ్పీహెచ్ఎస్ వావిలాల విద్యార్థినిలు ప్రథమస్థానంలో నిలిచి వచ్చేనెలలో రాష్ట్రస్థాయిలో హైదరాబాద్‌లో జరగబోయే పోటీలలో పాల్గొననున్నారని డీఈవో కె కె.రాము తెలిపారు. ఈసందర్భంగా డీఈవో మాట్లాడుతూ జానపదమంటే గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సంబంధించిన సంస్కృతి సాంప్రదాయాల కలయికను ప్రతిబింబిస్తాయని తెలిపారు. విద్యార్థులకు విభిన్న సంస్కృతుల పట్ల అవగాహన కూడా ఏర్పడుతుందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ కొనుకటి రాణి, సభ్యులు మహాత్మా హెల్పింగ్‌హానయండ్ వ్యవస్థాపకులు గంటా రవీందర్, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోతుగంటి నర్సయ్య విద్యార్థులను, పోటీకి విద్యార్థులను ప్రోత్సహించిన బి.కవిత, ఉపాధ్యాయులను అభినందించారు.



# మెట్‌పల్లి వార్త

**ఇబ్రహీంపట్నం, మల్లాపూర్**

## మెట్‌పల్లి మున్సిపల్ పరిధిలో ఆర్ఆర్ఆర్ కార్యక్రమం ప్రారంభం

**మెట్‌పల్లి టౌన్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :**



స్వచ్ఛతహీ సేవ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ మెట్పల్లి పట్టణంలో మున్సిపల్ ఆఫీసు నందు ఆర్ఆర్ఆర్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం మన ఇంటి వద్ద మనం వాడని బట్టలుకాని, పుస్తకాలు కాని, పిల్లల ఆట వస్తువులు, ఇతర వస్తువులు ఏమైనా తిరిగి ఉపయోగించగలిగేటట్టు ఉంటే వాటిని ఇతరులకు అందించడం. కావున పట్టణంలో ఎవరి వద్దనైనా ఇటువంటి వస్తువులు ఉంటే వాటిని మున్సిపల్ వాహనానికి ఇచ్చినట్లయితే వారి ద్వారా సేకరించిన వస్తువులను ఇతరులకు ఇచ్చి వాటిని తిరిగి ఉపయోగించే విధంగా చేయవచ్చు. కాబట్టి ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామ్య కావాలని కమిషనర్ గారు పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా మున్సిపల్ కమిషనర్ మోహన్ గారు మున్సిపల్ ఆఫీస్ నందు కొంతమంది తీసుకువచ్చిన పాత పుస్తకాలు, పాత బట్టలు కమిషనర్ గారు స్వీకరించి స్వయంగా ఇతరులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్‌పెక్టర్ రత్నాకర్ హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, నిజాం, అశోక్ ప్రజలు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరాల నిర్వహణ

**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :**



జగిత్యాల మండలం రూరల్ గ్రామం బాలపల్లిలో మాజీ సర్పంచ్ పడిగల భూపతిరెడ్డి సహకారంతో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం రోజున ఐదుగురు డాక్టర్ల బృందంతో విషజ్వరాలు విజృంభిస్తున్న వేల ప్రైవేట్ హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగా జిల్లా వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో అంటు వ్యాధులు ప్రబలుతున్న వేళా తగు జాగ్రత్తలు తీసుకునేలా గ్రామస్తులకు అవగాహన కల్పించారు. శ్రీలక్ష్మినరసింహ న్యూరో హాస్పిటల్ డాక్టర్ విశాల్ కుమార్ నూరాలజిస్ట్ మహావీర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ శ్రీనివాస్,ఆర్థోపెడిక్ సర్జన్,డాక్టర్ శ్రీకాంత్ జనరల్ ఫిసిసియన్ డాక్టర్ స్రవంతి క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ అనుదీప్తి జనరల్ ఫిజిసియన్ తదితర డాక్టర్ల బృందంచే సుమారు 150 మందికి పైగా గ్రామస్తులకు షుగర్‌బిపి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు.ఈ సందర్బంగా తాజా మాజీ సర్పంచ్ పడిగల భూపతిరెడ్డి,పలువురు గ్రామస్తులు డాక్టర్ల సేవా దృక్పథంను అభినందించారు.

## సత్తా చాటిన పాలకుర్తి ప్రభుత్వ గురుకుల బాలికలు

**పాలకుర్తి, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :**

పాలకుర్తి మండలకేంద్రంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎస్జిఎఫ్ఐ ఆధ్వర్యంలో మండలస్థాయి బాలికల క్రీడలు మండలకేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, కళాశాలలోజరిగాయి. ప్రిన్సిపాల్ స్వరూప ఆధ్వర్యంలో ఈక్రీడా పోటీలలో మండలంలోని 20ప్రభుత్వ పాఠశాల బాలికలు పాల్గొన్నారని తెలిపారు. పాఠశాల, కళాశాల బాలికలు అండర్ 17స్థాయి కబడ్డీలో మొదటి బహుమతి సాధించగా అండర్-17స్థాయిలో ఖోఖోలో రెండవ బహుమతి, అండర్ 14స్థాయిలో ఖోఖోలో రెండవ బహుమంతి సాధించినట్లు తెలిపారు.

# ఉద్యమకారుడుపై నిందలా ఖబర్దార్

**- కెకెను విమర్శించే స్థాయి బిఆర్ఎస్ నేతలకు లేదు**

**- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ**

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ నాయకులు పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోని మాట్లాడుతూ ఉద్యమ నేత కేకే మహేందర్ రెడ్డిపై కెటిఆర్ ముఖ్య అనుచరులు మాట్లాడిన వ్యాఖ్యలను బేషరతుగా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని రకాల దోపిడీలను బిఆర్ఎస్ నాయకులు చేశారని ఆరోపించారు. బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేసింది మీరు... మేం కాదని అన్నారు. పద్మశాలీలకు రావాల్సిన రూ. 250 కోట్ల బకాయిలను విడుదల చేయకుండా ఎన్నికల్లో ఓట్లు దండుకోవాలని చేసింది మీరు అని తెలిపారు. బిల్లుల మంజూరు కోసం కెటిఆర్ దగ్గరికి వెళ్తే మమ్మల్ని తిట్టాడని సర్పంచ్‌లు బాధ పడ్డ విషయం వాస్తవం కాదా అని తెలిపారు. దోచుకున్నది చాలక కేకే మహేందర్ రెడ్డి మాట్లాడిన మాటలను వక్రీకరించి బిఆర్ఎస్ నేతలు బదునాం చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కేకే మహేందర్ రెడ్డిపై అవాకులు చెవాకులు పేలిన ఓ బిఆర్ఎస్ లీడర్ దందాలు, బెదిరింపు నాటకాలు సిరిసిల్లలో అందరికీ తెలుసునని గుర్తు చేశారు. ఇసుక పేరు మీద ఎన్ని కోట్లు సంపాదించావో అందరికీ తెలుసునని, త్వరలో మీ నాయకుల భూకబ్జాల బాగోతం బయట పెడుతామని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం సక్రమంగా రేషన్ షాపులను నడిపిస్తే ఈ పరిస్థితి వచ్చేది కాదని, గతంలో మహిళా స్వశక్తి సంఘాలకు కేటాయించిన రేషన్ షాపులను మీ నాయకులు కబ్జా చేసింది నిజం కాదా అని అన్నారు. గత ప్రభుత్వం చేసిన అరాచకాలు, దోపిడీ మళ్లీ పునరావృతం కాకుండా మా ప్రభుత్వం పారదర్శకంగా రేషన్ డీలర్ల నియామకాలు చేపట్టిందని, మరోసారి అనవసరంగా ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ జె టోనీ, ఎఎంసి వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం గౌడ్, నాయకులు కటకం రాజశేకర్, గుగ్గిళ్ల శ్రీకాంత్, బైరినేని రాము, డైరెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, పరశురాం, తిరుపతి రెడ్డి, గుగ్గిళ్ల రాములు, ఆరెపల్లి బాలు, గంగు కొండయ్య, కొత్తరవి, మునిగల రాజు, కిషన్, చందు, నాగరాజు, చిలుక శ్రీను, మహేష్ తదితరులున్నారు.






## విష్ణు కుటుంబాన్ని అండగా ఉంటాం

**-బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జీ చల్మెడ**

కోనరావుపేట, ప్రభాతవార్త:



బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబాన్ని అన్ని విధాలుగా ఉంటామని వేములవాడ నియోజకవర్గ ఇంచార్జీ చల్మెడ లక్ష్మినర్సింహారావు హామీ ఇచ్చారు. కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన శ్రీరామోజీ విష్ణు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, అతని కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విష్ణు పార్టీ బలోపేతం కోసం నిరంతరం పాటుపడేవాడని, గ్రామంలో పార్టీకి అతని లేని లోటు కనిపిస్తుందన్నారు. కార్యకర్తలే పార్టీ అభివృద్ధికి పునాదులన్నారు. అనంతరం విష్ణు చిత్రపటానికి పూల మాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన వెంట సెస్ వైస్‌చైర్మన్ తిరుపతి, కొలనూర్ సింగిల్‌విండో చైర్మన్ సంకినేని రామ్మోహన్‌రావు, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, మాజీ సర్పంచ్ గోపు పర్శయ్య, నాయకులు కాశవేణి మహేష్, వంగాల శ్రీనివాస్‌లు ఉన్నారు.

# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను కలిసిన జిల్లా పీల్డ్ అసిస్టెంట్లు

**- ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ పే స్కేల్ అమలు చేయాలి**

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

సిరిసిల్ల జిల్లాలోని మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామ స్థాయిలో పని చేసే జిల్లా లోని ఫీల్డ్ అసిస్టెంట్‌లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను మర్యాదూర్వకంగా కలిసి ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ అమలు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్లు మాట్లాడుతూ 18 సంవత్సరాలుగా గ్రామ స్థాయిలో విధులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఉద్యోగ భద్రత కల్పిస్తూ ఫీల్డ్ అసిస్టెంట్లకు పే స్కేల్ అమలు చేయాలని ఆది శ్రీనివాస్‌కు విన్నవించామని అన్నారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్య ప్రభుత్వం దృష్టిలో ఉందని, సంబంధిత మంత్రి, ముఖ్యమంత్రితో మాట్లాడి మీ సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నేదూరి మధు, జిల్లా ప్రచార కార్యదర్శి పసుల శేఖర్, జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు లకవత్ మున్నా నాయక్, రాష్ట్ర నాయకులు మంద రాజు, జేరిపోతుల చంద్రశేఖర్, అజ్మీరా రాజు, మరాఠీ రవి కుమార్, ఎడపెల్లి మహేందర్, ఆవునూరి వెంకటేష్, ఆకునూరి శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులున్నారు.



## నూతన ఎస్ఐని కలిసిన బిఆర్ఎస్ యూత్ నేతలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన రాంమోహన్‌ను బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు అవధూత మహేందర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ యూత్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందించి, శాలువాతో సత్కరించారు. ఇందులో బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు అవదూత మహేందర్, నెల్లుట్ల మహేష్, రమేష్, శ్రీకాంత్, మధు తదితరులున్నారు.

## మన్నెంపల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో ఏషియన్ హాస్పిటల్ కరీంనగర్ యాజమాన్యం ఆధ్వర్యంలో మన్నెంపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 200 మందికి ఏషియన్ హస్పటల్ వైద్యులు డాక్టర్ సాయికుమార్ ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్లు చరణ్, ఆర్థో మహేష్, స్నేహ, హాస్పిటల్ సిబ్బంది హజరై ఈ వైద్యశిబిరంలో 200 మందికి రక్త పరీక్షలు, బిపి, షుగర్, తలనొప్పి, ఛాతీనొప్పి, థైరాయిడ్, అల్సర్, కామెర్లు, చికెన్ గున్యా, డెంగ్యూ, టైఫాడ్, మలేరియా వంటి జబ్బులకు ఉచిత పరీక్షలు చేసి ,ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ మేడి అంజయ్య, ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్, కనకయ్య, సుదగోని సదయ్య గౌడ్ గ్రామస్తులు పాల్గోన్నారు.

## శ్రీదుర్గా భవాని మాత కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలో మహేంద్ర మేదరి సంఘం, నల్ల పోచమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో నల్లపోచమ్మ దేవాలయంలో ఏర్పాటు చేయనున్న శ్రీదుర్గ భవాని మాత చతుర్థ(4వ) నవరాత్రి ఉత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్. అంతకుముందు నల్ల పోచమ్మ ఆలయంలో పోచమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా వసతుల కల్పన మున్సిపల్ ద్వారా అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు తోట మల్లీకార్జున్, కూతురు రాజేష్, మహేంద్ర మెదరి సంఘ జిల్లా అధ్యక్షుడు గంగాధర్, పట్టణ అధ్యక్షుడు గంగారాం, నాయకులు ఏనుగుల రాజేంధర్, కుసరి రవి, చింత రమేష్, భీమయ్య, ప్రవీణ్, రాజు, మహేంద్ర మేదరి సంఘ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి తండ్రి పార్థీవ దేహానికి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖమంత్రి ఉత్తం కుమార్‌రెడ్డి తండ్రి నలమాద పురుషోత్తం రెడ్డి మృతి చెందగా ఆదివారం రోజున ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పురుషోత్తం రెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించి ప్రగాడ సానుభూతి తెలిపారు. అనంతరం రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి వారి అంతిమ యాత్ర దహన సంస్కారాల కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షల శిబిరం

**- శిబిరాన్ని ప్రారంభించిన ఎస్ఐ జి. అశోక్ రెడ్డి**



**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండల కేంద్రంలో లక్ష్మి ప్రసన్న ఫంక్షన్ హాల్ లో సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మెరుగు భీష్మచారి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా పోత్కపల్లి ఎస్ఐ జి. అశోక్ రెడ్డి పాల్గొని ఈ శిబిరాన్ని ప్రారంభించారు. అదే విధంగా 300 వరకు కంటి పరీక్షలు చేసిన ఎల్విపి బృందానికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ జి. అశోక్ రెడ్డి మాట్లాడుతూ... సదాశయ ఫౌండేషన్ నేత్ర అవయవ, శరీర దానాల పై కృషి చేస్తూ ఎందరో బాధితులకు వెలుగులు పంచడమే గాక ఉచిత వైద్య శిబిరాలు, పర్యావరణ పరిరక్షణకు పాటుపడడం, రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ సమాజ సేవలు చేయడం అభినందనీయమని ప్రశంసించారు. మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మాట్లాడుతూ.... సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి సేవల వలన ఓదెల గ్రామ పంచాయతీ రాష్ట్రంలో మంచి పేరు తెచ్చుకున్నదని కొనియాడారు. ఆదివారం ఉచిత కంటి పరీక్షల శిబిరంలో 300 వరకు పరీక్షలు చేయగా అవసరమైన వారికి కంటి అద్దాలు, శస్త్ర చికిత్సల కోసం వ్రాసి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మెరుగు భీష్మాచారి, అల్లం సతీష్, డాక్టర్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, డాక్టర్ కొండ్ర వేణు, క్యాతం మల్లేశం, సంతోష్, నిఖిల్, సారంగం, క్యాతం వెంకటేశ్వర్లు, సాయికృష్ణ, ఎల్విపి నుండి డాక్టర్ సుబ్బారావు, లోకేష్, కృష్ణ పాల్గొన్నారు. ఉచిత నేత్ర పరీక్షల శిబిరం నిర్వహించిన ఎల్విపి వారికి విజయవంతం చేసిన డాక్టర్ భీష్మాచారి బృందానికి, సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి అభినందనలు తెలిపారు. కాగా ఈ కార్యక్రమానికి వచ్చిన ఎస్ఐ ని శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# రైతు భరోసా, రుణమాఫీ ల పై ఇబ్బంది పెడుతున్న ప్రభుత్వం

**- బిజెపి జిల్లా అధ్యక్షులు**



**వీణవంక, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు భరోసా, పూర్తి రుణమాఫీ చేయడంలో ఇబ్బందులకు గురి చేస్తోందని జిల్లా బిజెపి అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం వీణవంక మండలంలో జరిగిన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంను గంగాడి ముఖ్య అతిథిగా హాజరై పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక బిజెపి నేతలతో బూత్ లను పర్యటించి నూతన సభ్యత్వాలను చేపట్టారు. నాయకులకు, కార్యకర్తలకు దిశా మార్గదర్శనం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సీజన్ దాటిన రైతు భరోసా అందించకపోవడంతో వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల అందరికి రుణమాఫీ చేస్తామని చెప్పి పూర్తి స్థాయిలో చేయకుండా రైతులకు ఇబ్బందులకు గురి చేస్తోందని, వెంటనే భరోసా, రుణమాఫీ అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఆదిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రఘు, ఉపాధ్యక్షుడు సంపత్ రావు, నర్సింహా రాజు, నియోజక కన్వీనర్ గౌతం రెడ్డి, సంజీవ రెడ్డి, మోర్చా జిల్లా కార్యదర్శి సమ్మిరెడ్డి లతో బిజెపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు కెకె పరామర్శ

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** గంభీరావుపేట మండలంలోని పలు గ్రామాలలోని మృతుల కుటుంబాలను సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి పరామర్శించారు. మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన వంగ బాల్‌రెడ్డి, ఎండి ఖురేష్, శ్రీగాధ గ్రామానికి చెందిన వడ్ల పెంటయ్య, కోళ్లమద్ది గ్రామానికి చెందిన భూపతి మహిపాల్, చాత్రబోయిన రాములు, గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన పల్లె రాములు, బరిగెల బాలకిషన్, నాగంపేట గ్రామానికి చెందిన పొత్తూరి బాలనర్సు లు ఇటీవల అకాల మరణం చెందగా ఆయా కుటుంబాలను పరామర్శించి వారికి ఓదార్చారు. ఈ సందర్భంగా కెకె మాట్లాడుతూ మృతి చెందిన కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని వారి కుటుంబాలకు మనోధైర్యం కల్పిస్తూ వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ హమీద్, జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు , మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు పాతూరి అంజిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ పర్శరాములు, డైరెక్టర్లు అజ్జా, రాజం, కోట లింగం, గరిగంటి రాజనర్సు, రాజారాంరెడ్డి, నాయకులు శంకర్, రాజుగౌడ్, లచ్చయ్య, యదుల్లా, వెంకటి, రాజువీర్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



# ఆర్యవైశ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా





**జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు లింబాద్రి**

**మెట్‌పల్లి టౌన్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా ఆర్యవైశ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు మైలారపు లింబాద్రి అన్నారు. మెటుపల్లి శివారు ఫంక్షన్ హాల్‌లో జిల్లాలోని ఆర్యవైశ్య నాయకులు, సభ్యులు, పలువురు ప్రముఖుల సమక్షంలో జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా మైలారపు లింబాద్రి ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, వేములవాడ రాజరాజేశ్వర సత్రం అధ్యక్షులు బుస శ్రీనివాస్, జగిత్యాల పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఊటూరి నవీన్ కూరగాయల సంతోష్‌లు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. కాగా ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని మెట్‌పల్లి వైశ్య సంగం అధ్యక్షులు మైలారపు రాంబాబు, కార్యవర్గము ఆధ్వర్యంలో ఘనంగ ఏర్పాట్లు చేసి నిర్వహించారు. అనంతరం మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మైలారపు రాంబాబు, కార్యవర్గము ఆధ్వర్యంలో ఘనంగ ఏర్పాట్లు చేసి నిర్వహించారు. అనంతరం మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మైలారపు లింబాద్రిచే ప్రమాణ స్వీకారం చేయించారు. అలాగే కార్యదర్శిగా బుడికే శ్రీకాంత్, కోశాధికారిగా పల్లెర్ల రాజయ్య, మహిళా సంఘం అధ్యక్షురాలుగా కాసం రాజశేఖర్, సేవాదళ్ అధ్యక్షుడుగా భూసం సతీష్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు లింబాద్రి మాట్లాడుతూ.. ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో ముందుండి, దినదిన అభివృద్ధి చెందాలని ఆర్యవైశ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, పేదవారికి అండగా ఉంటూ వారిని ఆదుకుంటానని అన్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో జిల్లాలోని సుమారు 3000 మంది వైశ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు ఫకినం కేదార్, కటకం శంకర్, చాద చందు, జలంధర్ లక్ష్మి నరసయ్య, బండారి శివ, పొంపట్టి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## జన్యుమార్పిడి పంటలపైన

# కేంద్రం పునరాలోచన చేయాలి



**మంథని రూరల్ - ప్రభాతవార్త:** కేంద్రం అమలు చేయాలని చూస్తున్న జన్యుమార్పిడి పంటలపైన పునరాలోచన చేయాలని కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి కోరారు. ఆదివారం హైదరాబాద్‌లో సీడ్‌కార్పొరేషన్ కార్యాలయంలో రాష్ట్రంలోని కిసాన్‌సెల్ చైర్మన్లతో పాటు ఇతర రాష్ట్రాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటల్లాడుతూ ఆహార పంటల్లో జను ్యమార్పిడి పద్ధతిని నియంత్రించాలని రైతులకు జన్యుమార్పిడి పంటలతో అనేక సమస్యలు వస్తాయని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాలతో పర్యావర్ణంతో ఆడుకోవద్దని అన్నారు. ఈ విషయంపైన అన్ని రాష్ట్రాల రైతు ప్రతినిధులు ఏకమైన కేంద్రంపైన ఒత్తిడి తీసుకవచ్చి జన్యుమార్పిడి పంటలపైన పునరాలోచన చేసేవిధంగా చేయాలన్నారు. ఈ సమావేశానికి రైతు నాయకులు కొదండరెడ్డి, పెద్దపల్లి జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముమ్మల సురేందర్‌రెడ్డితో పాటు రాష్ట్రంలోని రైతుసంఘం నాయకులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల ద్వారా

# రైతులు ఆర్థిక అభివృద్ధి చెందుతారు

**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట**



**ఎలిగేడు,ప్రభాతవార్త :** సహకార సంఘాలు ఇచ్చి రుణాల ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు.ఆదివారం ధూళికట్ట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 108వ సర్వసభ్య సమావేశం చైర్మన్ పుల్లూరి వేణుగోపాలరావు అధ్యక్షతన నిర్వహించారు.మొదటిసారి సర్వసభ్య సమావేశానికి వచ్చిన ఎమ్మెల్యే చింతకుంటను చైర్మన్ డైరెక్టర్లు సహకార సంఘం సిబ్బంది స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేశామన్నారు. ఆర్థిక పరిస్థితి కష్టంగా ఉన్న 6 గ్యారంటీలు అమలు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం అబద్దాలతో పాలన సాగించిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమ్ములు పరచడం కోసం కృషి చేస్తుందన్నారు.వర్షాకాలం పంట నుండి సన్నబడ్లు పండించే రైతులకు 500 బోనస్ అందజేస్తామన్నారు. పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ధూళికట్ట సింగిల్ విండో చైర్మన్ వేణుగోపాలరావు,జూలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గండు సంజీవ్,డైరెక్టర్లు,రైతులు,కాంగ్రెస్ నాయకులు,సీతావో రవీందర్‌రెడ్డితో పాటు సహకార సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

## గుగులోతు రాజమ్మ కుటుంబాన్ని

# పరామర్శించిన ఎమ్మెల్యే విజ్జన్న

**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలం లంబాడి తండా గ్రామానికి చెందిన గుగులోతు రాజమ్మ ఇటీవల మృతి చెందగా ఆదివారం వారి కుటుంబ సభ్యులను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు పరామర్శించి వారికి మనోధైర్యంగా ఉండాలని తెలిపారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ నిమ్మ నాయక్, ఆలయ కమిటీ డైరెక్టర్ రావర్తి మల్లేశం, కాంగ్రెస్ నాయకులు గుగులోతు లింగేష్, గుగులోతు సతీష్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# రెనే హాస్పిటల్‌లో వైద్య సదస్సు

### డాక్టర్ బంగారి స్వామి



**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** వరల్డ్ హార్ట్ డే ని పురస్కరించుకొని, ఆదివారం కరీంనగర్ రెనే హాస్పిటల్‌లో డిపార్ట్‌మెంట్ ఆఫ్ కార్డియాలజీ ఆధ్వర్యంలో గుండెకు సంబంధించిన ప్రాథమిక వైద్య పరీక్ష అయిన ఇసిజిపై వైద్య విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించినట్లు రెనే గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఛైర్మన్ ప్రొ॥ డా॥ బంగారి స్వామి తెలిపారు. ఈ సదస్సును డా॥ దినకర్, డా॥ రాజా విజయేంద్రరెడ్డి, డా॥ మహ్మద్ యూసుఫ్ రఫి అధ్యక్షత వహించినట్లు తెలిపారు. వైద్య సదస్సుకు మనకొండూర్ శాసన సభ్యుడు డా॥ కవ్వపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డా॥ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ తన ప్రతి ఒక్కరు వారి గుండె ఆరోగ్యంపట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ఇలాంటి వైద్య సదస్సులు నిర్వహించడం ద్వారా వైద్యులు వారి విజ్ఞానాన్ని ఇంకా మెరుగు పరుచుకోవచ్చని తెలిపారు. మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న రెనే కార్డియాలజీ విభాగాన్ని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం రెనే హాస్పిటల్ ఛైర్మెన్ ప్రొ॥ డా॥ బంగారి స్వామి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వరల్డ్ హార్ట్ డే సందర్భంగా వాకథాన్, వైద్య విద్యార్థులకు సదస్సులు, ఉచిత వైద్య శిబిరాలు సిపిఆర్ శిక్షణ లాంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. రెనే హాస్పిటల్‌లో చిన్నపిల్లల నుండి పెద్దవారి వరకు అన్ని రకాల గుండె జబ్బులకు వైద్యం అందించే అత్యాధునిక వైద్య సదుపాయాలు ఉన్నాయన్నారు. ఆరోగ్యశ్రీ, ఈహెచ్‌యస్, అన్ని కార్పొరేట్, ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు సంబంధించిన క్యాష్ లెస్ వైద్య సదుపాయం ఉందన్నారు. ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ వైద్య సదస్సుకు సుమారు 130 మంది వైద్యులు, వైద్య విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమలో ఫీజీషియన్లు డా॥ డిసి తిరుపతిరావు, డా॥ రఘురామన్, సీనియర్ పిల్లల వైద్య నిపుణులు డా॥ లక్ష్మణ్, డా॥ రమ, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డా॥ బండారి రాజ్ కుమార్, రెనే హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ రవీంద్రా చారి, డా॥ కృష్ణా రెడ్డి, డా॥ లతీష్ రెడ్డి, డా॥ నిఖిల్ లక్ష్మణ్, రెనే హాస్పిటల్ నాన్ క్లినికల్ డైరెక్టర్ అరవింద్‌రావు, జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పారమిత ఎక్స్‌ప్లోరికాలో దసరా కార్నివాల్





**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** పారమిత ఎక్స్ ప్లోరికా పాఠశాల దసరా కార్నివాల్‌ను, ఆదివారం కరీంనగర్ మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినులు సంప్రదాయక దుస్తులు ధరించి, సృజనాత్మక నైపుణ్యంతో వివిధ రకాల పూలతో పోటీపోటీగా బతుకమ్మలను పేర్చి అలంకరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బతుకమ్మ పాటల పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. అలాగే విజయదశమి చెడుపై మంచి సాధించిన విజయంగా భావించి రావణ విగ్రహాన్ని కాల్చారు.. అనంతరం వివిధ తరగతుల విద్యార్థినులు వారి తల్లులు ఉపాధ్యాయినులు, కోలటాలతో,నృత్యాలతో పాటలతో పలువురిని అలరించారు. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఈ. ప్రసాదరావు మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ముందస్తు బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన అనూకర్‌రావు, రశ్మిత, ప్రాచీ, వినోదరావు, వియుయం. ప్రసాద్, రమణ, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయురాలు శర్మిష్ఠ బసు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సర్దుబాటు ఉత్తర్వులను సవరించాలి

### ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పర్వతరెడ్డి



**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** ఉపాధ్యాయుల సర్దుబాటు చేస్తూ జీవో 25న అమలు చేయాలని ఇచ్చిన ఉత్తర్వులను సవరించాలని సవరణ చేసిన అనంతరమే సర్దుబాటు చేయాలని ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పర్వతరెడ్డి తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని వివేకానంద విద్యానికేతన్‌లో కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పిఆర్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎస్‌టియు కార్యకర్తల శిక్షణ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయులు తప్పనిసరిగా తమ సర్వీస్‌కు సంబంధించిన లీవ్ రూల్స్, పెన్షన్ రూల్స్‌పై కనీస అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆ ఉద్దేశ్యంతోనే యస్‌టియు సంఘ ఉపాధ్యాయులందరికి జిల్లా కేంద్రాల్లో సర్వీస్ రూల్స్, పెన్షన్‌రూల్స్ తదితర అంశాలపై అనుభవజ్ఞులైన విషయ నిపుణులచే శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు లేవనెత్తిన లీవ్ సమస్యలకు సంబంధించి పరిష్కార మార్గాలు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ ఉమ్మడి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పిఆర్ శ్రీనివాస్ కట్టా రవీంద్రచారి, మెరుగు సతీష్, శ్రీకాంత్ రెడ్డి, బైరం హరికిరణ్, మచ్చ శంకర్, వివేకానంద విద్యానికేతన్ ఛైర్మన్ సొగాని కొమరయ్య, రాష్ట్ర బాధ్యుడు రాజోజీ భూమయ్య శనిగరపు రవి, నడిపెల్లి సంతోష్ కుమార్, పిన్నింటి తిరుపతిరావు, సాన కిషన్, కందుకూరి దయానంద్, గాలేటి తిరుపతిరెడ్డి, వెలిచాల వెంకటస్వామి పాల్గొన్నారు.

## కజంపురం
# రాజేందర్‌కు డాక్టరేట్






**గోదావరిఖని, ప్రభాతవార్త:** లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్, ఆర్‌ఎంపి, పిఎంపి డాక్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ రామగుండం బాధ్యులు కజంపురం రాజేందర్‌ను డాక్టరేట్ వరించింది. హైదరాబాద్‌కు చెందిన ఆసియన్ ఇంటర్నేషనల్ కల్చరల్ యూనివర్శిటీ ఆధ్వర్యంలో ఆయన ఆదివారం ఈ అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా తన సన్నిహితులు మేయర్ అనిల్ కుమార్, సామాజిక సేవకులు మురళీ, డాక్టర్ మహేష్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ 143 పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు విలాసాగరపు శ్రీనివాస్‌తోపాటు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## కరీంనగర్ వార్త

## రాష్ట్రస్థాయి పోటీలకు
# గురుకుల విద్యార్థుల ఎంపిక



**మానకొండూర్, ప్రభాతవార్త :** రాష్ట్రస్థాయి బాల్‌బ్యాట్మెంటన్ క్రీడాపోటీలకు దేవంపల్లి తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల-కళాశాల విద్యార్థులు ఎంపకైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ యాదగిరి, వైస్‌ప్రిన్సిపాల్ జగన్నాథం తెలిపారు. మండల పరిధిలోని దేవంపల్లి గ్రామ తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో జిల్లాస్థాయి బాల్‌బ్యాట్మెంటన్ అండర్ 19జూనియర్స్ బాలబాలికల పోటీలను ఆదివారం నిర్వహించారు. జిల్లాస్థాయి క్రీడా పోటీలను కళాశాల ప్రిన్సిపాల్ యాదగిరి, వైస్‌ప్రిన్సిపాల్ జగన్నాథం పోటీలను ప్రారంభించారు. జిల్లాస్థాయి క్రీడా పోటీలో బాలురు 15మంది, బాలికలు 20మంది క్రీడాకారుల జిల్లా స్థాయినుండి పాల్గొని పోటీల్లో ప్రతిభను కనబరిచారు. జిల్లాస్థాయిలో ఎంపికైన క్రీడాకారులకు అక్టోబర్ 4,5,6తేదీలలో కామారెడ్డిలో జరిగే రాష్ట్రస్థాయి బాల్‌బ్యాట్మెంటన్ పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాస్థాయి క్రీడాపోటీలో గెలుపొంది రాష్ట్రస్థాయికి ఎంపికైన గురుకుల పాఠశాల విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్, వైస్‌ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలకు కే.యశ్వంత్, బి.అనివర్షత్, వేణు, బి.సాయిరాం, కె.అభిలాష్, బి.సాత్విక్‌నాయక్, ఎస్‌కె.ఫైజాన్, బి.విఘ్నేష్, డి.దినేష్, కార్తీక్, కె.అభిలాష్, ఎంపికైనట్లు తెలిపారు. అలాగే బాలికల విభాగంలో మానస, వినుత, సిరి, చందన, శ్రీవర్షిని, సాహితి, నేహా, స్నేహిత, కళ్యాణి, రమ్య, జెస్సి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కరీంనగర్ జిల్లా జాయింట్ సెక్రటరీ ఏ.రాములు, ఆర్గనైజింగ్ సెక్రటరీ వినోద్‌కుమార్, మానకొండూర్ పాఠశాల, కళాశాల పిటి శివప్రసాద్, బద్దెనపల్లి పాఠశాల పిడి అలేఖ్య, చొప్పదండి గర్ల్స్ పాఠశాల పిడి భవాని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మానేరు వాగులో
# మూడు ఇసుక ట్రాక్టర్లు గల్లంతు

మొదటి పేజి తరువాయి...

శ్రీనివాస్‌నగర్ గ్రామానికి చెందిన మూడు ట్రాక్టర్లు ఇసుక కోసం మానేరువాగులోకి శనివారం రాత్రి వెల్లినారు. ఎల్‌ఎండి గేట్లు ఎత్తడంతో మానేరు వాగులో నీటి ప్రవాహం ఎక్కువ కావడంతో ఇసుక కోసమని మానేరు వాగులోకి ముగ్గురు ట్రాక్టర్లను తీసుకొని వెల్లగా నీటి ప్రవాహం పెరగడంతో ట్రాక్లర్లను వదిలేని డ్రైవర్లు ఒడ్డుకు రావడం జరిగింది. మానేరువాగులోని నీటి ప్రవాహానికి ట్రాక్టర్లు నీటిలో మునిగి కనిపంచకుండా పోయాయని గ్రామస్థులు తెలిపారు. మానేరువాగులో నీటిప్రవాహం తగ్గుతే తప్ప గల్లంతైన ట్రాక్లర్లు దొరకడం కష్టమని స్థానికులు అంటున్నారు.



## మడిపల్లి గీతా పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా ఒల్లాల రాజ భాస్కర్

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

జమ్మికుంట మండలం మడిపల్లి గీతా పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా ఒల్లాల రాజ భాస్కర్ ను గీతా పారిశ్రామిక సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో గీతా పారిశ్రామిక సహకార సంఘం సభ్యులను సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఒల్లాల రాజభాస్కర్, ఉపాధ్యాక్షులుగా నాగపూరి కిరణ్, డైరెక్టర్లుగా ల్యాదల్ల కృష్ణమూర్తి, నేరెళ్ళ కృష్ణమూర్తి, ఉమ్మగాని సారంగం, మాచర్ల సదానందం, బోనగాని శ్రీనివాస్, నాగపూరి తిరుపతి, పంజాల మల్లేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనా అధ్యక్షుడు ఒల్లాల రాజభాస్కర్ కమిటి సభ్యులు మాట్లాడుతూ.... రాబోయే రోజుల్లో గీతా కార్మికుల అభివృద్ధి కోసం పాటుపడతానని తెలిపారు.



## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటి ఎన్నిక

**శంకరపట్నం, ప్రభాత వార్త:**

శంకరపట్నం మండలంలోని శ్రీ లక్ష్మి ప్రసన్న ఫంక్షన్ హాల్ లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటి ఎన్నిక ఆదివారం జరిగింది. శంకరపట్నం మండల నూతన అధ్యక్షుడిగా ఎల్కపల్లి సుధీర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు జేరిపోతుల మహేందర్ ప్రకటిస్తూ నియామక పత్రాన్ని చేతుల మీదుగా సుధీర్ కు అందించారు. మండల గౌరవ అధ్యక్షులుగా బొంగోని అభిలాష్ గౌడ్, ఎల్కపల్లి మధుకర్, ఉపాధ్యక్షులు బామల్లపల్లి నవీన్, ప్రధాన కార్యదర్శి గరిగ రంజీత్ కుమార్, సహాయ కార్యదర్శులుగా దేవునూరి మల్లేష్, కోశాధికారి కనకం మహేష్, కార్యవర్గ సభ్యులు గొర్ల అనిల్, ఎల్కపల్లి కళ్యాణ్ లను ఏకగ్రీవంగా నియమించారు. ఈ కార్యక్రమానికి మానకొండూర్ ఇంచార్జీ దేవునూని కిష్టయ్య అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి మహేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపెల్లి సతీష్, రాష్ట్ర కార్యదర్శి సాంబారి కొమురయ్య, అంతడుపుల బాపు, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి వంతడుపుల సంపత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇరుగు రాళ్ళ కిష్టయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శులు బూత్కూరి కాంత, పార్నంది జలపతి, గరిగే ప్రభాకర్, బండారి తిరుపతి, బొజ్జ చంద్రమౌళి, గొట్టె అర్జున్, దేవునూరి కుమారస్వామిలు హజరయ్యారు. సంఘ నాయకులు మాట్లాడుతూ.... అంబేద్కర్ ఆలోచన విధానాన్ని గ్రామ గ్రామన విస్తృత పరచాలని మండల నూతనకమిటికి సూచించారు. మండల నూతన అధ్యక్షుడిగా ఎల్కపల్లి సుధీర్ ను ఎన్నుకున్నందుకు సంఘం బలోపేతానికి, ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీల ఐక్యత కు తోడ్పడుతానని కృతజ్ఞతలు తెలిపారు.



# మరుగున పడుతున్న కులవృత్తులకు మెరుగుపడేలా కృషిచేస్తాం

## కులగణన తరువాతనే స్థానిక ఎన్నికలు పాపన్నగౌడ్ విగ్రహావిష్కరణలో మంత్రి పొన్నంప్రభాకర్

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్శిటీ ద్వారా మరుగునపడుతున్న కుల వృత్తులకు మెరుగుపేలా కృషిచేస్తామని రాష్ట్ర బీసీ, రవాణాశాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు. జనగామ జిల్లా లింగాలఘణపురం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సర్దార్‌సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆదివారం రాష్ట్ర బీసీ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ కడియం కావ్య, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా, డీసీపీ రాజమహేంద్రనాయక్, ఎమ్మెల్యే కడియం శ్రీహరి లతోకలిసి ఆవిష్కరించారు. అనంతరం బీసీ, ఎక్సైజ్ శాఖ ఆద్వర్యంలో కాటమయ్య రక్షా కిట్స్ పంపిణీ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఎంపీ, కలెక్టర్ ఎమ్మెలేలతో కలిసి గౌడ కులస్తులకు రక్షా కిట్స్‌ను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గౌడ హక్కులకోసం సమస్యలకోసం ఎల్లప్పుడూ కృషిచేస్తానని, దసరా లోపు గౌడ కులస్తులకు ఎక్స్‌గ్రేషియా బకాయిలు చెల్లిస్తామన్నారు. మనకు తెలియకుండానే మన పూర్వీకుల పోరాట స్ఫూర్తి మనకు వస్తుందన్నారు. సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్‌పోరాటలను ఆనాడు బాహ్య ప్రపంచానికి తెలియకుండా చేశారని, ఈనాడు గౌడ కులస్తులు చైతన్యవంతులై పాపన్నను మార్గదర్శకంగా తీసుకుంటున్నారన్నారు. మహానీయుల విగ్రహం పెట్టడంతోనే సరిపెట్టవద్దని వారు చేసిన పోరాటాలను నిత్యం స్మరించుకోవాలన్నారు. వారి విగ్రహం చూసినప్పుడల్లా మనలో మార్పు రావాలన్నారు. ఏఒక్క గౌడ కులస్తులు తాటిచెట్టు మీదినుంచి పడకుండా వారి రక్షణకోసం ప్రభుత్వం కాటమయ్య రక్షా కిట్స్‌ని రూపొందించిందని తెలిపారు. నిట్ వారు పరిశోధనలు జరిపి కాటమయ్య రక్షా కిట్స్‌ను తయారుచేశారని తెలిపారు. రెండేళ్లలో రాష్ట్రంలోని ప్రతీ గౌడకులస్తులకు కాటమయ్య రక్షా కిట్స్ అందిస్తామన్నారు. ఈ కిట్స్ వాడకం గురించి శిక్షణ తీసుకొని దీనిని ఎలా వాడాలో అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. కుల గణన తరువాతనే స్థానిక ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని అనేక కార్పోరేషన్‌లను ఏర్పర్చినట్లు తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్శిటీ ద్వారా మరుగునపడుతున్న కులవృత్తులకు మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక శిక్షణ ఇచ్చి జీవనోపాధి అవకాశాలు మెరుగుపడేలా కృషిచేస్తామన్నారు. కులవృత్తిని అనుసరిస్తూనే మన బిడ్డలకు విద్యనుకూడా అందించాలన్నారు. బిడ్డల చదువు విషయంలో ఏ తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయవద్దన్నారు. ఉన్నతమైన విద్యతో కుటుంబం దిశా దశ మారుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న 25వేల పాఠశాలల్లో 11వేల కోట్ల రూపాయలతో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ఎన్నో అభివృద్ధి పనులను చేశామని మంత్రి తెలిపారు. పాఠశాలలు అన్నింటికి ఉచిత కరెంటు, తాగునీరు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఏర్పడగానే 19వేల మంది టీచర్లకు ప్రమోషన్‌లు కల్పించామన్నారు.

### మహానీయుల చరిత్ర ప్రతీ ఒక్కరికి తెలిసేలా కృషి చేయాలి..: ఎంపీ కడియం కావ్య

జనగామ జిల్లాలో ఎన్నో పోరాటాలు చేసిన మహానీయులు చాలామంది ఉన్నారని, అందరికి గొప్ప చరిత్ర ఉందని ఎంపీ కడియం కావ్య అన్నారు. మహానీయుల చరిత్ర ప్రతీ ఒక్కరికి తెలిసేలా కృషిచేయాలని, తెలంగాణ సాధించుకున్నాక వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా జరుపుకుంటూ స్మరించుకుంటున్నామని తెలిపారు. మహానీయుల చరిత్ర అడుగంటిపోకుండా వారి పోరాట పటిమలు భావితరాలకు తప్పకుండా తెలిసేలా కృషిచేయాలన్నారు. ప్రతీ ఒక్కరి సంక్షేమంకోసం ప్రభుత్వం ఆలోచించి అందుకు తగినట్లుగా సంక్షేమ పథకాలను అందిస్తుందని తెలిపారు.

### జనగామ జిల్లా పోరాటాల గడ్డ.. : ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జనగామ జిల్లా పోరాటాల గడ్డ అని ఇక్కడ కేంద్రంగా ఎన్నో ఉద్యమాలు జరిగాయని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఈ మట్టిలోనే తిరుగుబాటు చేసే, ప్రశ్నించే తత్వం ఉందన్నారు. ఈ జిల్లాలో పుట్టడం మన అదృష్టం అన్నారు. చాలి ఐలమ్మ, దొడ్డికొమురయ్య, సర్దార్‌సర్వాయి పాపన్నగౌడ్ లాంటి పోరాట యోధులకు మనం వారసులం అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ స్ఫూర్తితో మనందరం ముందడుగు వేయాలన్నారు. లింగాల ఘణపురం మండలానికి సంవత్సరానికి రెండు చొప్పున ఆరు కమ్యూనిటీహాల్స్‌ను మంజూరు చేస్తానన్నారు. గౌడ కులస్తులు ఎవరైనాచెట్టు మీది నుంచి ప్రమాదవశాత్తు పడి మరణిస్తే నెలలోపు ఎక్స్‌గ్రేషియా వచ్చేలా చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరుతున్నానని తెలిపారు. కార్యక్రమంలో పార్టీనాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గౌడసంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## మృతుల కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**



బోయినిపల్లి మండల కేంద్రానికి చెందిన దాసరి బాబు గల్ఫ్ లో గుండెపోటుతో మరణించగా వారి కుటుంబాన్ని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ధర్మెందర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, పవన్, తిరుపతి తదితరులు పరామర్శించి సానుభూతిని వ్యక్తం చేశారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండల కేంద్రంలోని లక్ష్మి గణపతి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం 1986 - 87 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ప్రధానోపాధ్యాయుడు పులి అశోక్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆనాటి గురువులైన మాధవ రెడ్డి, సత్తయ్య, సూరోజు శ్రీనివాస్, విశ్రాంత ఎంపిడివో చింతల రవీందర్ రెడ్డి, ప్రస్తుత ఉపాధ్యాయుడు వెంకట్రాజం లను విద్యార్థులు పూలమాలలు వేసి ఘనంగా శాలువాలతో సన్మానించారు. అనంతరం ఆనాటి స్మృతులను గుర్తుకు తెచ్చుకోని ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకోని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పూర్వ విద్యార్థి ప్రభుత్వ ఉపాధ్యాయుడు తాటికొండ వీరాచారి, గంగారెడ్డి, రాజయ్య, రాజేందర్, జ్యోతి రాణి, శ్రీమతి, రాజేంద్ర ప్రసాద్, రాజి రెడ్డి, బుచ్చన్న లతో పాటు పూర్వ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోనో కార్పస్ వలన కోటి జీవరాసులకు ప్రాణనష్టం సంభవిస్తుంది

**మహబూబాబాద్, సెప్టెంబర్29, ప్రభాతవార్త:**

కోనో కార్పస్ మొక్కతో ప్రాణానికే నష్టం సంభవిస్తుందని శాస్త్రవేత్తలు సైతం హెచ్చరించిన సంగతి పాఠకులకు విదితమే. గత ఆరు నెలల క్రితం వార్త దినపత్రికలో ఇట్టి విషయాన్ని ప్రచురించగా స్పందించిన మహబూబాబాద్ మున్సిపాలిటి వెంటనే చెట్లను తొలగించారు. కాని చెట్లను పూర్తిగా తొలగించకుండా కట్ చేయడంతో దాని కండం నుండి మళ్లీ కోనో కార్పస్ మొక్క చిగురిస్తుంది. కోనో కార్పస్ మొక్క చుట్టూ ఎపుగా పెరుగడంతో ఆ చెట్టు గాలి పీలుస్తున్న ప్రజలకు తీవ్ర అనారోగ్యాల పాలవుతున్నారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రాణనష్టమే కాకుండా కోటి జీవరాసులకు కూడా దీని వల్ల ముప్పు వాటిల్లుతుందని ఇటీవల కొంతమంది శాస్త్రవేత్తలు బహిరంగంగానే వెల్లడించారు. ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ అధికారులు కోనో కార్పస్ చెట్లను వేర్లతో సహా తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. మొక్కలను తొలగించిన స్థానంలో పూలమొక్కలు, ఓషధ మొక్కలు నాటాలని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ మొక్కల వలన ఆక్సిజన్ మెండుగా ఉంటుందని తద్వారా ప్రజలు ఆయురారోగ్యాలతో జీవించవచ్చని అంటున్నారు.

# రెనే ఆసుపత్రిలో ఈసిజిపై అవగాహన సదస్సు

**- పాల్గొన్న మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**

గోదావరిఖని, ప్రభాతవార్త.

వరల్డ్ హార్ట్ డేను పురస్కరించుకొని స్థానిక రెనే ఆసుపత్రిలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ కార్డియాలజీ ఆధ్వర్యంలో గుండెకు సంబంధించిన ప్రాథమిక వైద్య పరీక్ష అయిన ఇసిజిపై వైద్య విద్యార్థులకు అవగాహన సదస్సును ఆదివారం నిర్వహించారు. ఈ సదస్సుకు డాక్టర్ దినకర్, డాక్టర్ రాజా విజయేంద్ర రెడ్డి, డాక్టర్ మహమ్మద్ యూసుఫ్ రఫీ అధ్యక్షత వహించారు. ఈ వైద్య సదస్సుకు ముఖ్య అతిథిగా వృత్తిపరంగా వైద్యులు అయిన మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వీరితోపాటు సీనియర్ రెనే గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ బంగారి స్వామి, ఫిజిషియన్లు డాక్టర్ డిసి తిరుపతి రావు, డాక్టర్ రఘురామన్, సీనియర్ పిల్లల వైద్యు నిపుణులు డాక్టర్ లక్ష్మణ్, డాక్టర్ రమ, తెలంగాణ మెడికల్ కౌన్సెలర్ మెంబర్ డాక్టర్ బండారి రాజ్‌కుమార్, రెనూ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రవీంద్ర చారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ తన విద్యార్థి దశను గుర్తు చేసుకున్నారు. ప్రతీ ఒక్కరూ తమ గుండె ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ఇలాంటి వైద్య సదస్సులు నిర్వహించడం ద్వారా వైద్యులు తమ విజ్ఞానాన్ని ఇంకా మెరుగు



పరుచుకోవచ్చని, ఇంత మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న రెనే కార్డియాలజీ విభాగాన్ని ప్రత్యేకంగా అభినందించారు. వైద్య సదస్సుకు సుమారు 130 మంది వైద్యులు, వైద్య విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణా రెడ్డి, డాక్టర్ లితీష్ రెడ్డి, డాక్టర్ నిఖిల్ లక్ష్మణ్, రెనే ఆసుపత్రి నాన్ క్లినిక్ డైరెక్టర్ అరవింద రావు, జనరల్ మెనేజర్ పవన్ ప్రసాద్ తదితరులున్నారు.

# సింగరేణికి రావాల్సిన 33వేల కోట్ల బకాయిలను చెల్లించాలి

**- రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఎఐటియుసి అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య**

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణికి రావాల్సిన 33వేల కోట్ల రూపాయల బకాయిలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని, లేకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి కౌన్సెల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వ సంస్థలైన జెన్‌కో, ట్రాన్స్‌కోలకు బొగ్గు, విద్యుత్‌ను సరఫరా చేస్తుం దని, త ప్రభుత్వం హయాంలో బొగ్గు అమ్మినవి 12వేలు, విద్యుత్ సరఫరా చేసినందుకు 17వేల కోట్ల రూపాయలు సింగరేణికి చెల్లించకుండా 29వేల కోట్ల రూపాయలు బకాయిలు పడిందని, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత ్వం కూడా 4వేల కోట్ల బకాయిలు పడిందని, మొత్తం 33వేల కోట్ల రూపాయల బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి ఉపాధ్యక్షులు సంకె అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం,



బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్‌లు మాట్లాడారు. ఎఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్, ఫిట్ కార్యదర్శులు, ఆఫీస్ బేరర్‌లు, కార్యకర్తలు అధిక సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికులందరికీ లాభాల వాటా చెల్లించాలి

**- సింగరేణి ఆర్జీ I జిఎం కార్యాలయం ముందు ధర్నా**

గోదావరిఖని, ప్రభాతవార్త.




సింగరేణి కాంట్రాక్టు కార్మికులందరికీ లాభాల వాటా చెల్లించాలని ఐఎఫ్‌టియు అనుబంధ ఎస్‌సిసిడబ్ల్యూయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర నాయకులు ఈ.రాజేందర్ అన్నారు. సింగరేణి ఆర్జీ 1 కార్యాలయం ముందు ఆదివారం ధర్నా చేపట్టారు. అనంతరం ఆర్జీ 1 పర్సనల్ మెనేజర్ శ్రావణ్ కుమార్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి కంపెనీ ప్రకటించిన లాభాలలో సులభ్, నర్సరీ, ఓబిలలో పని చేసే కాంట్రాక్టు కార్మికులకు కూడా లాభాల వాటా చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం జీవో నెంబర్ 22ను గెజిట్ విడుదల చేసి, కాంట్రాక్టు కార్మికులకు జీతాలు పెంచాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రెండు ఐఎఫ్‌టియుల ఆధ్వర్యంలో ఈ నెల 30న ఛలో హైదరాబాద్ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపు నిచ్చారు. ఈ ధర్నాలో ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్, నాయకులు ఎడ్ల రవి కుమార్, పి.వెంకటి, ఎన్.రాజేందర్, జె.కిష్టయ్య, దేవయ్య, రమేష్, వెంకటస్వామి, కె.విజయలక్ష్మి, నాగమ్మ, భాగ్యలక్ష్మి, భాగ్యమ్మ, కృష్ణవేణి, పి.లక్ష్మి, జనగామ రాజన్న, కాంపల్లి మల్లేశం తదితరులున్నాం

# కుల నిర్మూలనకై జ్యోతిబాపూలే స్ఫూర్తితో పోరాడుదాం

**- సిపిఐఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

కుల నిర్మూలనకై జ్యోతిబాపూలే స్ఫూర్తితో పోరాడుదామని సిపిఐఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మహాత్మ జ్యోతి బాపూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ స్థాపన 151వ వార్షికోత్సవం సందర్భంగా సిపిఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీ జిల్లా కార్యాలయంఒల పార్టీ ఆధ్వర్యంలో కుల నిర్మూలన సదస్సును ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రి బాయిల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పూలే స్థాపించిన సత్య శోధక్ సమాజ్ ఏర్పడి 151 సంవత్సరాలు గడిచిన సమాజంలో కులం నేటికీ కొనసాగుతుందని అన్నారు. సమాజ మార్పు కోసం, కుల నిర్మూలన కోసం, పోరాడినటువంటి ఎందరో మహానుభావులను ఆదర్శంగా తీసుకొని కార్మిక వర్గం రైతాంగం ముందుకు పోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుమ్మడి వెంకన్న, గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, ఆడెపు శంకర్, మార్త రామన్న, గొల్లపల్లి చంద్రన్న, కోడిపుంజు లక్ష్మి, పెండ్యాల రమేష్, గూడూరు వైకుంఠం, బండి అశోక్ తదితరులున్నారు.



## పెద్దపల్లి వార్త

**పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ**

### రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన


గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ 7వ డివిజన్‌లో పవర్ హౌస్ కాలనీలో ఎస్‌డిఎఫ్ రోడ్డు నిర్మాణానికి టెండర్ పూర్తి చేయగా, శంకుస్థాపన కార్యక్రమాన్ని కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు ఎండి.నజీముద్దీన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. కాంగ్రెస్ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్, 7వ డివిజన్ కార్పొరేటర్ వేగోళపు రమాదేవి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ తిప్పారపు శ్రీనివాస్ హాజరై పనులను ప్రారంభించారు. నిధులు మంజూరు చేయించి, పనులు ప్రారంభించడం పట్ల ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంకణాల మౌనిక రాజు, ఆరిఫ్, ఓదెలు, అర్కటి శంకర్, దశరథం, నరేష్, విమల, నంది వెంకటేష్ తదితరులున్నారు.

### 200 మందితో 220వ పోలింగ్ బూత్‌లో బిజెపి సభ్యత్వం

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ 38వ డివిజన్ 220వ పోలింగ్ బూత్‌లో 200 మందితో బిజెపి సభ్యత్వ నమోదు పూర్తయ్యిందని జిల్లా సభ్యత్వ ఇన్‌ఛార్జి క్యాతం వెంకట రమణ అన్నారు. ఆదివారం ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి వివరిస్తూ బిజెపిని బలోపేతం చేసేందుకు సభ్యత్వ నమోదులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పోలింగ్ బూత్‌లలో బూత్ కమిటీల ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు 20వేల సభ్యత్వం పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మినగర్ మండల అధ్యక్షుడు కోడూరి రమేష్, అపర్ణ, శ్రీనివాస్ తదితరులున్నారు.

### పోరాటాలలో మహిళాశక్తి భాగస్వామ్యులు కావాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

సమ సమాజం కోసం పోరాటాలలో మహిళా శక్తి భాగస్వామ్యులు కావాలని భారత జాతీయ మహిళా సమాక్య (ఎన్‌ఎఫ్ఐడబ్ల్యూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి పిలుపునిచ్చారు. ఎన్‌ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా విస్తృత స్థాయి సమావేశం ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో రమ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడారు. దేశంలో సనాతన ధర్మం పేరుతో స్త్రీలపై విధించిన ఆంక్షలు, మూఢాచారాలు, కట్టుబాట్లతో కౌటిల్యుని నీతి సూత్రాలతో మనువు ప్రవేశ పెట్టిన సనాతన ధర్మాల పేరుతో సంప్రదాయాలు మహిళా శక్తిని నిర్వీర్యం చేస్తున్నాయన్నారు.సమసమాజ నిర్మాణంకై మహిళా లోకం ప్రతిఘటన పోరాటాలలో మమేకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్, సమాక్య నాయకురాలు మడికొండ ఓదెమ్మ, చింతల సుజాతలు మాట్లాడారు. ఈ సమావేశంలో నూతనంగా కన్వీనింగ్ కమిటీని వేశారు. కన్వీనర్‌గా ఆసాల రమా, కో కన్వీనర్‌గా శనిగరపు తిరుమల, సభ్యులుగా ఓదెమ్మ, తాటిపల్లి భాగ్య, కలవేన విజయలక్ష్మి, సుజాత, తార, విజయ, రాజమ్మ తదితరులున్నారు.

# రీ- ఒరియంటేషన్ కోర్స్ ఫర్ స్కాట్ ట్రైనర్ శిక్షణలో కంకణాల రాంరెడ్డి

**చొప్పదండి ప్రభాతవార్త:**

మండల పరిధిలోని చాకుంట జడ్పీ ఉన్నత పాఠశాలఫిజిక్స్ ఉపాధ్యాయులు, అసిస్టెంట్ లీడర్ ట్రైనర్ కంకణాల రాంరెడ్డి ఈనెల 24 నుండి 28 వరకు ఒడిశా స్టేట్ భారత్ స్కాట్స్, గైడ్స్ హెడ్క్వార్టర్ భువనేశ్వర్‌లో జరిగిన రీ- ఒరియంటేషన్ కోర్స్ ఫర్ స్కాట్ ట్రైనర్స్ ప్రోగ్రాంలోపాల్గొన్నారు. ఈకార్యక్రమం మధ్య ప్రదేశ్‌లోనినేషనల్ ట్రైనింగ్ సెంటర్ భారత్ స్కాట్స్అండ్ గైడ్స్ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కంకణాల రాంరెడ్డి స్కాటింగ్ స్కిల్స్ లో భాగంగావాల్యుబెస్డ్ స్కాటింగ్ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ చేశారు. స్కాట్,గైడ్స్ కుం సబందించినఅనేలంశాలు హైక్, పెట్రోల్ మీటింగ్స్, క్యాంప్స్,బెసిక్, అడ్వాన్స్ కోర్స్ కు శిక్షణ ఇచ్చే సమయంలో మెలుకువలు తెల్సుకున్నారు. స్కాటింగ్ స్కిల్స్ లో అత్యంత ప్రతిభ కనబర్చి ప్రశంసా పత్రాన్ని పొందిన బారత్ స్కాట్స్ అండ్గైడ్స్ కరీంనగర్ జిల్లా




కార్యదర్శి తెలంగాణ స్కాట్స్ ట్రైనర్ కంకణాల రాంరెడ్డినిరాష్ట్ర కార్యదర్శి అరుణ్‌కుమార్, రాష్ట్ర సహాయ కార్యదర్శి జాన్ షామ్యూల్, జిల్లా కమీషనర్ లక్ష్మినారాయణ, రాష్ట్ర శిక్షణ అధికారి పరమేశ్వర్, జిల్లా శిక్షణ కమీషన్ షరీఫ్ ఆహ్మద్, జిల్లా ఆర్గనైజింగ్ కమీషనర్ సదయ్య, కె శ్రవణ్‌కుమార్, చాకుంట ప్రధానోపాధ్యాయులు కలికోట తిరుమల్,చొప్పదండి మండల విద్యాధికారి డి.శ్రీనివాస్, ఉపాధ్యాయులు యూ.బాల్ రెడ్డి, ఏ.శ్రీనివాస్, సరోజ, అనీస్, ఫాతిమాలు ప్రత్యేకంగా అభినందించారు.

# చొప్పదండి వార్త



## నేడు మహజన సభ

**చొప్పదండి ప్రభాతవార్త:**



చొప్పదండి పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయసహాకార సంఘంలో సోమ వారం మహాజనసభ నిర్వహిస్తున్నట్లు సింగిల్ విండో ఛైర్మెన్ వెల్మ మల్లారెడ్డి, ముఖ్య కార్యనిర్వహాణధికారి కల్లెం తిరుపతి రెడ్డిలు తెలిపారు. ఉదయం 10 గంటలకు సంఘ కార్యాలయంలో మహజన సభ నిర్వహిస్తున్నామని సహాకార సంఘ సభ్యులందరూ సకాలంలో హజరై విజయవంతం చేయాలని కోరారు. సంఘ పురాభివృద్దిపై చర్చ జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్క సభ్యులు విధిగా హజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాకార సంఘం ఉపాధ్యాక్షులు ముద్దం మహేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హాలు అమలు చేయాలి

**యాబై సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి పింఛన్ ఇవ్వాలి**

**కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్**

**గోవిందరావుపేట, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** కల్లుగీత కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలనీ యాబై సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి పింఛన్ ఇవ్వాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆదివారం నాడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గోవిందరావుపేట మండలం పస్రా రాంపూర్‌లో గీత కార్మికుల సమావేశం సొసైటీ అధ్యక్షులు జక్కు రాజు గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రతి ఒక్క గీత కార్మికునికి మోపేడ్ బైకులు ఇవ్వాలని ఏజెన్సీ నాన్ ఏజెన్సీ అనే తేడా లేకుండా తాటి చెట్లు ఎక్కుతున్నా ప్రతి ఒక్కరికి సెప్టీ మొకులు ఇవ్వాలని అన్నారు. గీత కార్మికులు చెట్టుపై నుండి పడి చనిపోవడం, చెట్ల మించి జారిపోవడంతో వికలాంగులుగా కావడం జరుగుతుందన్నారు. ఇప్పటికే 520 మంది ప్రమాదాలకు గురయ్యారని, గత ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ఈ ప్రభుత్వం జాప్యం చేస్తుందని ఎలాంటి జపం చేయకుండా తక్షణమే ఎన్నికలలో ఇచ్చిన హామీ అమలు చేస్తూ గీత కార్మికులకు ప్రాణ రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు 10 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా నెలరోజుల లోపు



ఇస్తామన్నారు. అధికారంలోకి వచ్చి ఆరు నెలలు అయినా ఇప్పటికి వరకు ఎవరికీ ఇవ్వలేదన్నారు. కల్లుగీత కార్మిక వృత్తి పింఛన్ ఐదు వేలు రూపాయలు ఇవ్వాలని, జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలని అన్నారు. 560 జీవో ప్రకారం తాటి చెట్ల పెంపకానికి ఐదు ఎకరాల భూమి ప్రభుత్వమే కొని ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కొరకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్పూర్తితో పోరాటాలకు సిద్దం కావాలని గీత కార్మికులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జక్కు నర్సయ్య గౌడ్, బుర్ర వేణు గౌడ్, బొమ్మగోని జగదీశ్వర్‌గౌడ్, జక్కు మొగిలి గౌడ్, మెరుగు సుధాకర్ గౌడ్, పూజారి నర్సయ్య గౌడ్, ధోనికెలా మల్లికార్జున్ గౌడ్, చిదురాల దుర్గ ప్రసాద్, కక్కెరన్ల శ్రీనివాస్ గౌడ్, పూజారి సారంగం గౌడ్, జక్కు వేణు గౌడ్, నాతి సూరయ్య గౌడ్, గీత కార్మికులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

**చొప్పదండి ప్రభాతవార్త:**



చొప్పదండిలోని యంగ్ బాయ్స్ యూత్‌క్లబ్ నూతన అద్యక్షుడిగా ఎలిగేటి సంజీవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యాక్షుడిగా యం.డి. కాజా ఆలీ,ప్రధానకార్యదర్శి గా ఎం.డి. జహీరోద్దిన్, కోశాధికారిగా సింహచలం విశ్వమోహన్, ప్రచార కార్యదర్శిగా ఎండి షాబీర్‌లను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా గుంటిశ్యామ్, బి. రమేష్,బొడిగె శేఖర్‌గౌడ్,మంద చందు, జిట్ట కుమార్, జే. శేఖర్, కడారి మోహన్, ప్రవీణ్, రాచర్ల లక్ష్మణ్,బి. మహేందర్ లను ఎన్నుకున్నారు.

## పార్టీలకతీతంగా బీసీలు ఏకం కావాలి

**-గుమ్మడవెల్లి మాజీ సర్పంచ్ గుండెబోయిన లింగం యాదవ్**

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్రంలోని బీసీలంతా 42శాతం రిజర్వేషన్ల కోసం పార్టీలకతీతంగా చేయిచేయి కలుపుతూ ముందుకు సాగాలని కొండమల్లేపల్లి మండలం గుమ్మడవెల్లి గ్రామ మాజీ సర్పంచ్ గుండెబోయిన లింగం యాదవ్ ఆదివారం మాట్లాడారు. అంతేకాక రాజ్యాధికారమే ధ్యేయంగా రిజర్వేషన్ల సాధన కోసం బీసీలంతా ఏకమై రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కెటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం రిజర్వేషన్లు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ఉన్న బీసీలంతా ఏకమై బీసీల లక్ష్య సాధనకు ముందుకు రావాలని ఆకాక్షించారు.

## నేడు ఉద్యోగు విరమణ అభినందన సభ

**మర్రిగూడ, 29సెప్టెంబర్,ప్రభాతవార్త:**

గత 14 సంవత్సరాలుగా విద్యారంగంలో ఉపాద్యాయులుగా విశేష సేవలు అందించి ఎంతోమంది విద్యార్థుల జీవితాలను తీర్చి దిద్ది మండల ,జిల్లా ,రాష్ట్ర జాతీయ ఉత్తమ ఉపాద్యాయులుగా అవార్డులు పొంది అక్షరాస్యత ఉధ్యమంలో రాష్ట్ర గవర్నర్‌చే ప్రశంస పత్రం అందుకొని పాఠశాల అభివృద్ధి కొరకు సహకరించి విద్యార్థుల,గ్రామస్తుల మన్ననలు పొంది ఉద్యోగ విరమణ పొందుతున్న జాతీయ ఉత్తమ ఉపాద్యాయ అవార్డు గ్రహీత కె.జనార్థన్ ఎన్ఎఫ్‌టి హెచ్ఎం శివన్నగూడలో ఈ నెల 30వ తేదీ (సోమవారం) స్థానిక ఎంపిపిఎస్ శివన్న గూడ పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని మండల ఉపాద్యాయులు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని పాఠశాల ప్రధానో పాద్యాయులు ,ఉపాద్యాయ బృందం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

**మద్దిరాల, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:**



ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కలా అవిల్లమల్లు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని చిన్ననేమిల గ్రామానికి చెందిన పులుసు వెంకటేష్‌కి రూ.40వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరంలా మారిందని ఎంతో మంది నిరుపేద ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి నుండి అండ్ ఎల్ఓసీల ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని, వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేని ప్రజలందరూ సీఎం రిలీఫ్‌ఫండ్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రత్యేక చొరవ తీసుకొని సీఎం సహాయ నిధి ద్వారా తమకు అందించిన ఆర్థిక సహాయానికి బాధిత కుటుంబాలు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి వెంకన్న, ఎండీ నజీర్ ఖాన్, జాటోత్ చెన్ను నాయక్, లకావత్ రాములు నాయక్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సీపీఆర్ ట్రైనింగ్‌లో జన విజ్ఞాన వేధిక కమిటీ

**మంగపేట సెప్టెంబర్29, ప్రభాతవార్త**

ప్రపంచ వృదయ ధినోత్సవం సందర్భంగా జన విజ్ఞాన వేదిక, శ్రీనివాసా గుండె చికిత్సాలయం వారు సంయుక్తంగా కాకాతీయ మెడికల్ కాలేజీలో సీపీఆర్‌పై శిక్షణా కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఆకస్మికంగా వచ్చే గుండె పోటుకు ప్రథమ చికిత్స అందించే సీపీఆర్ ట్రైనింగ్ డాక్టర్ రామక శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈశిక్షణకు జెవీవీ ములుగు జిల్లా కమిటీ అధ్యక్షులు కొయ్యాడ మల్లయ్య, ప్రధాన కార్యదిర్శ గడ్డి శ్రీనివాస్, హెల్త్ కమిటీ కన్వినర్ మునిగాల రాకేష్ హాజరై సీపీఆర్ గురించి అవగాహణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఒక్క సారిగా గుండె పోటు వస్తే ఏవిధంగా ప్రధమ చికిత్స చేయాలి, ఎంత సమయంలో ఏవిధంగా సీపీఆర్ చేస్తే ప్రాణాలు కాపాడ వచ్చు అనే విషయాలను వారికి వివరించారు. నర్సింహా, ఇతియాజ్, రోహిత్ హాజరై శిక్షణ పొందడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా జెవీవీ హెల్త్ కన్వినర్ మునిగాల రాకేష్ మాట్లాడుతూ ఈశిక్షణ పొందిన తర్వాత వీరు కొంత మందికి శిక్షణ ఇచ్చి ములుగు జిల్లా అంతటా సీపీఆర్ పైన శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ రామక శ్రీనివాస్ ప్రొఫేసర్ లక్ష్మారెడ్డి, జెవీవీ ములుగు జిల్లా అధ్యక్షులు కొయ్యాడ మల్లయ్య, ప్రధాన కార్యదర్శి గడ్డి శ్రీనివాస్, జెవీవీ హెల్త్ కన్వినర్ మునిగాల రాకేష్ పాల్గొన్నారు.

## కుటుంబాన్ని వెంటాడుతున్న అనారోగ్యం

### - ఆర్థిక పరిస్థితులతో ఇబ్బందులు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన గసికంటి రామస్వామి (35) గ్రామ పంచాయతీ కార్మికుడి కుటుంబాన్ని అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. రామస్వామి భార్య కావ్యకు కాల్షియం లోపంతో కాళ్లు కదలకపోవడంతో మంచానికే పరిమితం అయ్యింది. కావ్యకు వికలాంగుల పెన్షన్ రాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటుంది. ఈ సమస్య ఇలా ఉంటే భర్త రామస్వామి గ్రామ పంచాయతీలో ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. 15 రోజుల క్రితం రామస్వామికి విష జ్వరం రావడంతో కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ యాజమాని మంచం పట్టడంతో ఆ కుటుంబ పోషణ ఇబ్బందిగా మారింది. రామస్వామి తల్లిదండ్రులు రాజవ్వ బక్కయ్య అనారోగ్యంతో మృతి చెందారు. కుటుంబాన్ని పోషిస్తున్న రామస్వామి అనారోగ్య భారీన పడటంతో కుటుంబ పోషణ భారంగా మారింది. గ్రామ పంచాయతీ కార్మికుడు రామస్వామి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, భార్య కావ్యకు వికలాంగుల పెన్షన్ అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. బాధిత కుటుంబాన్ని జిల్లా గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం అధ్యక్షుడు మల్యాల నర్సయ్య ఆదివారం పరామర్శించారు.

## దళిత హక్కుల సమితి జిల్లా ప్రధాన కార్యదర్శిగా భూమేశ్వర్

పెగడపల్లి- ప్రభాతవార్త :



దళిత హక్కుల పోరాట సమితి జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా పెగడపల్లి మండలం కీచులాటపల్లి గ్రామానికి చెందిన ఇరుగురాల భూమేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షులుగా వెంగళాయిపేట గ్రామానికి రాచర్ల సురేష్, కార్యవర్గ సభ్యులుగా సుంకె ప్రకాష్, ఇరుగురాల శ్రీనివాస్‌ను దళిత హక్కుల పోరాట సమితి జిల్లా మహాసభలో ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువకుడికి సన్మానం

పెగడపల్లి- ప్రభాతవార్త :



మండలంలోని నందగిరి గ్రామానికి చెందిన పొన్నం ప్రణయ్ కుమార్‌గౌడ్ వివిధ విభాగాల పరీక్షలలో మంచి ప్రతిభ కనబరచి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించినందున ప్రణయ్‌కుమార్‌ను ఆదివారం నందగిరి గ్రామ మాజీ గ్రామ సర్పంచ్ గాజుల రాకేష్ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## కళాకారుని స్మృతి లో ఒగ్గు కథ ఆడబిడ్డ సంధ్యా కథ

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



వేములవాడ రైతు బిడ్డ, సీనియర్ కళాకారుడు కి.శే. వారాల నారాయణ జ్ఞాపకార్ధం ఆడబిడ్డ సంధ్యారాణి ఒగ్గు కథ గాజర్ల దేవయ్య, మల్లేశం చే ఒగ్గు కథ గానం చేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కొబ్బరికాయ కొట్టి ఒగ్గు కథను ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో కి.శే, వారాల నారాయణ కుమారుడు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం రాజన్న సిరిసిల్ల జిల్లా కన్వీనర్ వారాల దేవయ్య, కళా సంస్థాన వ్యవస్థాపక అధ్యక్షులు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి జిల్లా కళా సంస్థ అధ్యక్షులు సామానపల్లి శ్రీనివాస్, నృత్య కళానికేతన్ సేవా సంస్థ అధ్యక్షులు మనువాడ లక్ష్మి నారాయణ, కళాకారుల విభాగం రాజన్న సిరిసిల్ల జిల్లా కో కన్వీనర్ గుమ్మడి రాజేశం గౌడ్, మిద్దె రాములు, కళాపీఠం అధ్యక్షులు మిద్దె పరశురాములు, రాష్ట్ర కాంట్రాక్టర్ అసోసియేషన్ కార్యదర్శి దర్శనాల శంకర్, ఒగ్గు కళా పీఠా మహుడు వనం రాజయ్య, సనుగుల ప్రసాద్, గోస్కుల రవి, వార్డు అధ్యక్షులు రామ్ గోపాల్ రావు, వారాల కుటుంబ సభ్యులు రవికృష్ణ, వెంకట కృష్ణ లు కళాకారులందరికి ఘనంగా సన్మానించి ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులందరికి, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తండ్రి మృతి పట్ల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ప్రగాఢ సంతాపం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

నీటి పారుదల శాఖ,సివిల్ సప్లయ్ శాఖ మంత్రి ఉత్తం కుమార్‌రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి మరణం పట్ల డా.సంజయ్ కుమార్ తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు.ఉత్తం కుమార్‌రెడ్డికి ఆయన సతీమణి కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి,కుటుంబ సభ్యులకు తన సానుభూతిని ప్రకటించారు.

## ఉచిత మెగా వైద్య శిబిరాల నిర్వహణ

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ గ్రామం బాలపల్లిలో మాజీ సర్పంచ్ పడిగల భూపతిరెడ్డి సహకారంతో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం రోజున ఐదుగురు డాక్టర్ల బృందంతో విషజ్వరాలు విజృంభిస్తున్న వేల ప్రైవేట్ హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో అంటు వ్యాధులు ప్రబలుతున్న వేళా తగు జాగ్రత్తలు తీసుకునేలా గ్రామస్తులకు అవగాహన కల్పించారు. శ్రీలక్ష్మీనరసింహ న్యూరో హాస్పిటల్ డాక్టర్ విశాల్ కుమార్ నూరాలజిస్ట్ మహావీర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ శ్రీనివాస్,ఆర్థోపెడిక్ సర్జన్,డాక్టర్ శ్రీకాంత్ జనరల్ ఫిసిసియన్ డాక్టర్ స్రవంతి క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ అనుదీప్తి జనరల్ ఫిజిసియన్ తదితర డాక్టర్ల బృందంచే సుమారు 150 మందికి పైగా గ్రామస్తులకు షుగర్‌బిపి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ పడిగల భూపతిరెడ్డి,పలువురు గ్రామస్తులు డాక్టర్ల సేవా దృక్పథంను అభినందించారు.

# వేములవాడ వార్త

## రాజన్న గోశాలలో కలెక్టర్ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గోశాలలో ఆదివారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కుటుంబ సమేతంగా గోవులకు ప్రత్యేక పూజలు చేశారు. గోపూజ కార్యక్రమంలో కలెక్టర్ తల్లిదండ్రులు పాల్గొని వాటికి పచ్చ గడ్డి ఆహారంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వినోద్ రెడ్డి, ఏఈఓ శ్రీనివాస్, ఆలయ అర్చకులు, రెవెన్యూ అధికారులున్నారు.

## రాజన్నను దర్శించుకున్న శృంగేరి పీఠం శిష్య బృందం

వేములవాడ, ప్రభాతవార్త.



దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని ఆదివారం ఉభయ తెలుగు రాష్ట్రాల శృంగేరి పీఠం సంచాలకులు పసర్లపాటి బంగారయ్య శర్మ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి చేరుకున్న వారికి అర్చకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. దర్శనమనంతరం స్వామివారి కల్యాణ మండపంలో వేదోక్త ఆశీర్వాదం చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

### - బిఆర్ఎస్ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ

చందుర్తి, ప్రభాతవార్త.

కార్యకర్తలు సైనికుల్లా పని చేసి పార్టీకి పూర్వ వైభవం తేవాలని బిఆర్ఎస్ వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మీనరసింహ రావు అన్నారు. చందుర్తి, రుద్రంగి మండలాల కార్యకర్తలతో లింగంపేట గ్రామంలో శనివారం బిఆర్ఎస్ వన భోజన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆచరణకు సాధ్యం కానీ హామీలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ బలాన్ని, బలగాన్ని చూపించాలని దిశానిర్దేశం చేశారు. లింగంపేట గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.



# గ్రామంలో హైవోల్టేజీ లైట్ల వెలుగులు

*దంతాలపల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త*

ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే డా. రామచంద్రునాయక్ సహకారంతో మండలంలోని దాట్ల గ్రామంలో రూ. 7లక్షల ప్రత్యేక నిధులనుండి లైట్ల సౌకర్యం ఏర్పాటుగా జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపిటీసి కొమ్మినేని సతీష్ టెంకాయ కొట్టి పనులను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆటోస్టాండ్, కొత్త బజారు, శివాలయం, రచ్చబండ వంటి ముఖ్యమైన ప్రధాన కూడల్లల్లో ఏర్పాటు



చేసినట్లు తెలిపారు. గతంలో ఎమ్మెల్యే నిదుల నుండి ఇచ్చిన రూ. 15లక్షల పనులను పూర్తిచేయగా, సిడిఎఫ్ నిదుల నుండి పాఠశాల మూత్రశాలలు, ప్రవారిగోడ నిర్మాణం కొరకు రూ. 10లక్షలు మంజూరి ఇచ్చారని. ఈ పనులను త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఏఈ సుగుణార్, గ్రామశాఖ కాంగ్రెస్ అధ్యక్షులు గుండాల ఐలయ్య, వార్డు సభ్యులు శేరి సురేష్, గ్రామ ఉపాధ్యక్షులు వీరన్న, సీనియర్ నాయకులు మద్రు శ్రీను, పొడిశెట్టి వెంకట నారాయణ, బలేశా, అశోక్, నరేష్, గుండగాని శ్రీను, కోడి శ్రీను, బషీర్, శివకుమార్, పేర్ల వెంకన్న, శివాలయం పూజారి పత్తి నాగేశ్వర్‌రావు, లైన్‌మెన్ ఉపేందర్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటా : ప్రభుత్వ విప్

*నర్సింహులపేట, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త*



డోర్నకల్ నియోజకవర్గంలోని ఏ కార్యకర్తకు కష్టమొచ్చిన అదుకొవాడని సిద్దంగా ఉండి, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటామని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డా. రామచంద్రునాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు మహబూబ్‌ఖాన్ తండ్రి మృతి చెందటంతో వారి కుటుంబంతోపాటు మండల కేంద్రానికి చెందిన షపి, రేఖ రంగయ్య కుటుంబాలను పరమార్శించిన అనంతరం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ... డోర్నకల్ నియోజకవర్గంలోని ఎవరికి ఏ ఆపద వచ్చినా తాను అండగా ఉంటామని రైతులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అద్యక్షులు జినుకల రమేష్, పార్టీ నాయకులు రపి, దస్రు నాయక్, మదు, రామకృష్ణ, వెంకన్న, రమేష్, యాకయ్య, మున్వర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారుల ఆత్మీయ సమ్మేళనం

*ఇనుగుర్తి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త*



వాలిబాల్ క్రీడకు ఇనుగుర్తి గ్రామం ప్రసిద్ధి. వాలిబాల్ అంటేనే ఇనుగుర్తి, ఇనుగుర్తి అంటేనే వాలిబాల్ క్రీడాకారుల నిలయం, ఈ క్రీడద్వార గ్రామంలో 80మంది వాలిబాల్ క్రీడాకారులు ఉన్నతస్దానంలో ఎస్పి, డిఎస్పీతోటుపాటే నేడు భారత జాతీయ వాలిబాల్ జట్టుకు మాజీ కెప్టెన్ వ్యవహరిస్తున్న ఇనుగుర్తి గ్రామానికి చెందిన కన్నా వెంకటనారాయణ ఉండటం విశేషం. ఈ క్రమంలో వాలిబాల్ క్రీడల్లో రాణిస్తూ ఎక్కడెక్కడో ఉంటున్న క్రీడాకారుందరూ ఆదివారం జడ్పిఎస్ఎస్ ఉన్నత పాఠశాలలో డిఎస్పీ కందునూరి నాగయ్య అధ్యక్షతన ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకోగా జాతీయ వాలిబాల్ భారత మాజీ కెప్టెన్ కన్నా వెంకటనారాయణ హాజరై క్రీడల ప్రాముఖ్యతను యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో కందునూరి వెంకన్న, వద్దిరాజు పెద్ద వెంకన్న, హుస్సెన్, బొబ్బిలి వెంకన్న, కన్నా సాంబయ్య, పరుపాటి రాజేందర్, కుమారస్వామి, మైబురెడ్డి, ఒద్దిరాజు గీత, లత, బాగ్యమ్మ, సుధారాణి, ఉమలతోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల అడ్‌హాక్ కమిటీ ఎన్నిక

*ఇనుగుర్తి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర సాధనకోసం ఉద్యమం చేసిన ఉద్యమకారులందరూ కలిసి మండల కేంద్రంలోని వద్దిరాజు నారాయణ పార్కులో ఆదివారం అడ్‌హక్ కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ మండల అద్యక్షులుగా గండు నాగన్న, ప్రధాన కార్యదర్శిగా కందాల రంగన్న, కోశాధికారిగ కూటికంటి మధు, ఉపాద్యక్షులుగా మామిడి శోభన్, లింగాల నర్సయ్య, గుండ్రపల్లి శ్రీనివాసన, గుజ్జునూరి వెంకన్న, సంయుక్త కార్యదర్శిగా కాల్సాని ప్రభాకర్, లింగాల శ్రీనివాస్, గౌరవ సలహాదారులుగా దీకొండ వెంకన్నలతోపాటు పలువుర్నీ ఎన్నుకున్నారు.

## ఉద్యోగ, ఉపాధి కల్పనలో ప్రభుత్వాలు విఫలం : సిపిఎం

*ఇనుగుర్తి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త*



ఉద్యోగ, ఉపాధి కల్పనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని సిపిఎం జిల్లా కార్యదర్శి గునిగంటి రాజన్న అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సిపిఎం గ్రామశాఖ మహాసభను గంజి సంజీవరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇనుగుర్తి మండల కేంద్రంగా ఏర్పడి 2సంవత్సరాలు కావస్తున్నా మండల కేంద్రంతో తహశీల్దార్ కార్యాలయం తప్ప మరే కార్యాలయాలు ఏర్పాటు చేయడకపోవడం పట్ల ప్రభుత్వ చిత్తశుద్దిని ప్రశ్నించారు. అనంతరం మండల సిపిఎం నూతన కార్యదర్శిగా ఆవుల వెంకన్న, సహాయ కార్యదర్శిగా గంజి సంజీవరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు మార్తినేని పాపారావు, యాకుబ్‌రెడ్డి, మండల కార్యదర్శులు పెరుమాండ్ల తిలక్, మోడెం వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులుగా చాగంటి కిషన్, కావటి నర్సయ్య, మండల కార్యదర్శి జెల్ల జయరాజు, ఉప్పలయ్య, యాకయ్య, జంపయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## బాధితునికి ఎమ్మెల్యే పరామర్శ

చిన్నగూడూరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త



మండలకేంద్రానికి చెందిన సుదగాని వెంకటయ్యను కొందరు దుండగులు నక్సల్స్ అంటూ బేదిరించి డబ్బులు వసూలు చేసిన విషయం పాఠకులకు విదితమే. ఈ మేరకు ఆదివారం ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ బాధితుడు వెంకటయ్యను కలసి సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితున్ని పరామర్శించి దైర్యం చెప్పారు. ఎస్పితో మాట్లాడి బాధితునికి భరోసా కల్పించారు. ఎమ్మెల్యే వెంట పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సుదగాని నగేష్, బత్తెం రమేష్, శ్రీను, జీవన్, ఉప్పలయ్య, రవి తదితరులు ఉన్నారు.

## పరిరక్షణ ఫోరం జిల్లా ఇంచార్జీగా కుమారస్వామి

తొర్రూరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

బాలల హక్కుల పరిరక్షణ ఫోరమ్ జిల్లా ఇన్చార్జిగా పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త దొనికెన కుమారస్వామి నియమితు లయ్యారు. ఈ మేరకు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు క్రాంతి కిరణ్ నియామక ఉత్తర్వులు అందించారు. బడి బయట ఉన్న బాలలను పాఠశాలల్లో చేర్పించడం, వారి హక్కులను కాపాడడం కోసం బాలల హక్కుల పరిరక్షణ ఫోరం పనిచేస్తొంది. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్యవివాహాలను నిరోధించడం, బాలలపై జరుగుతున్న అకృత్యాలను అరికట్టేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తానని కుమారస్వామి తెలిపారు. నియామకానికి సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



## కేవులా నాయక్‌కు ఘన నివాళ్ళు

తొర్రూరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

మానుకోట మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ తండ్రి



కేవులా నాయక్ ఇటీవల మృతి చెందిన విషయం విధితమే. కాగా ఆదివారం దశదిన కార్యక్రమానికి తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ధరావత్ కిషణ్ నాయక్, జాటోత్ సాయి కృష్ణ, గజ్జేల వినోద్ రెడ్డిలు, హాజరై బీనోత్ శంకర్ నాయక్, డాక్టర్ సీతామాలక్ష్మి దంపతులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపినారు. అనంతరం కేవులా నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఎండి అమీర్, పెందొట కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

తరిగొప్పుల, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :

పీడిత ప్రజల హక్కుల కోసం ప్రజాసమస్యల పరిష్కారం కోసం అనునిత్యం ప్రజల పక్షాన గొంతుక వినిపించింది సీపీఎం పార్టీ మాత్రమేనని, కార్యకర్తలు పార్టీని బలోపేతం కోసం సైనికుల్లా పనిచేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు ఆదివారం పిలుపునిచ్చారు. తరిగొప్పుల మండలం పోతారం గ్రామంలోసీపీఎం గ్రామశాఖ మహాసభ ప్రారంభ సూచికగా పార్టీజెండాను రాపర్తి రాజు ఆవిష్కరించారు. గ్రామంలోపెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించిన అనంతరం సీపీఎం సీనియర్ నాయకులు నారోజు రామచంద్రం అధ్యక్షతన నూతన గ్రామశాఖ కార్యదర్శిగా సుంకు రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నిర్వహించిన సభలో రాపర్తిరాజు పాల్గొని మాట్లాడారు. సీపీఎంజిల్లా కమిటీ సభ్యులు భూక్య చందు నాయక్, నాయకులు సుంకు రాజు, ఎండబట్ల కుమారస్వామి పాల్గొన్నారు.

# మహిళలు ఆర్ధికంగా అభివృద్ధి చెందాలి

*దుగ్గొండి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త*

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఏపిఎం గుజ్జుల రాజ్‌కుమార్ అన్నారు. ప్రశాంతి మండల సమాఖ్య కార్యాలయంలో ఆదివారం 15వ వార్షక మహాసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మహిళా వ్యాపార వేత్తలుగా తయారై ఆర్థికంగా భలోపేతం కావాలన్నారు. గ్రామాల్లో మహిళా సంఘాలను భలోపేతం చేసేవిధంగా ప్రతి మహిళా కృషి చేయాలన్నారు. మహిళా సంఘాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి నిరంతరం పాటుపడాలన్నారు. ఈ



కార్యక్రమంలో అన్నారపు లలిత, మండల సమాఖ్య కార్యదర్శి బోడకుంట్ల రజిత, కోశాధికారి సావిత్రి, సీసీలు పద్మ, బాబు, సీఏలు తదితరులు పాల్గొన్నారు.

# దసరా సద్దుల బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

## -మున్సిపాలిటీ అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

తెలంగాణలో అతిపెద్ద పండుగైనటువంటి సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారులు పట్టణంలోని సానిటేషన్, వీధి దీపాలు, మంచినీటి సౌకర్యాలపై దిశా నిర్దేశం చేస్తూ పట్టణంలో పరిశుభ్రతతో పాటు ప్రజలకు మంచినీటి సౌకర్యాలు అందిచుటకు అధికారులు కృత నిశ్చన్తో పని చేయాలని లేని పక్షంలో చర్యలు తీసుకోపడుతుందని అన్నారు. మంచినీటి సౌకర్యం కొరకు అమృత్ పథకంలో



30 కోట్ల రూపాయలు మంజూరు వచ్చిందని పట్టణంలో గతంలో నిర్మించిన ట్యాంకులతో పాటు నూతన ట్యాంకు నిర్మాణం పరితకతను పూర్తి చేయాలని గతంలో పెండింగ్‌లో ఉన్న మిషన్ భగీరథ పనులను పూర్తి చేయాలని ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటిని అందించాలని అన్నారు. మురికి కాలవలు రోడ్డు శుభ్రం చేస్తూ ఎప్పటికప్పుడు ప్రజలకు మంచి వాతావరణంలో అందించాలని దిశ నిర్ధేశం చేశారు. తెలంగాణలో అతి పెద్ద పండుగ సద్దుల, బతుకమ్మ దసరా ఉత్సవాలను యధావిధిగా నిర్వహించాలని ఎక్కడ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మంచి విద్యుత్ కాంతుల్లో నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమీషనర్ ఈ.జోన్న, ఏఈ రాజేష్, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కౌన్సిలర్లు బత్తిని రాజేందర్, ఎలకంటి విజయ్‌కుమార్, ములుకల వినోద సాంబయ్య, ఓర్సు అంజలి, శానిటేషనన ఇన్‌స్పెక్టర్ నాగరాజులు పాల్గొన్నారు.

# మెలుకువలు పాటించి వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు

నర్సంపేట, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త



మెలుకువలు పాటించి వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయని బయో ఫ్యాక్టర్ ఏఎస్ఎం గోపగాని శ్రీనివాస్ అన్నారు. బయో ఫ్యాక్టరీ వారి రైతు అవగాహన సదస్సు బాంజిపేట గ్రామంలో నిర్వహించగా ఈ సమావేశంలో 80 మంది రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు కెమికల్ ఫర్టిలైజర్‌తో పాటు జీవన ఎరువులు, కలిపి వాడుకుంటే భూమి యొక్క పిహెచ్ లెవల్ పెరుగుతుందని సారవంతంగా నేల తయారువతుందని మిర్చి రైతులకు పసుపు వరి రైతులకు బయో ఫ్యాక్టరీ వారి ప్రొడక్టులు గురించి విశ్లేషించడం జరుగుతుందన్నారు. ఈ సదస్సులో భాగంగా రైతులకు బయో ఫ్యాక్టరీ వారి ప్రొడక్టులు లక్కీ డ్రా చేయడం జరిగిందని, దీనిలో ఫస్ట్ విన్నర్ వాంకుడోతు గణేష్, ఎన్‌పీకే బయో ఫ్యాక్టర్ ట్రిబుల్ యాక్షన్ ప్రోగ్రాం 2 విన్నర్ మేకల రాజు, బయో ఫ్యాక్టరీ వారి ఆధార్ గోల్డ్ 4 కేజీ త్రీ విన్నర్ అజ్మీర నెహ్రు బయో ఫ్యాక్టరీ వారి నూనరటీ టౌన్. 4 విన్నర్ కుక్కమేడి అశోక్ బయో ఫాక్టరీ వారి పెంటాజియా వీరికి శ్రీనివాస్, రాము నర్సంపేట, వెంకటేశ్వర ఏజెన్సీ ద్వారకపేటరోడ్ నందు రైతులకు అందించి ఫ్యాక్టర్ కంపెనీ తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు.

# సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తాం

## -ఏఎంసీ వైస్ చైర్మన్ హరిబాబు

ఖానాపురం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని గుగులోతు రామస్వామినాయక్, ఏఎంసీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబులు అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఖానాపురం కార్యాలయం ఆవరణంలో సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖానాపురం సహకార సంఘం అభివృద్ధి చేస్తామని రైతులకు ఎరువుల అమ్మకంలో గాని కొనుగోలు కేంద్రంలోని జిల్లాలోని మొదటి స్థానంలో నిలిచిందన్నారు. రైతులకు ఎరువుల వరి ధానయం కొనుగోలు కొరకు అనునిత్యం సహాయ సహకారం అందిస్తామని సంఘ అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే సహకారంతో బుధరావుపేటలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం మాజీ ఎంపిటిసిలకు మాజీ సర్పంచ్లకు మెమోంటోతో చాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవినేని వేణుకృష్ణ, వై.అంజనేయులు, సీఈవో డైరెక్టర్ సునీత, సాంబయ్య, రాజు, కుమారస్వామి, అచ్యుతం రవీందర్‌రావు, మాజీ ఎంపిటిసిలు మాజీ సర్పంచ్‌లు సంఘ సభ్యులు రైతులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూమిని కాపాడాలి

నెక్కొండ, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త



ప్రభుత్వ భూమిని కాపాడాలని నెక్కొండ పట్టణంలోని హనుమాన్ బజార్‌కాలనీ వాసులు ప్రభుత్వాన్ని ఒక ప్రకటణ ద్వారా కోరారు. ఆక్రమణకు గురువుతున్న భూమిపై వారు విలేకరులతో మాట్లాడుతూ నెక్కొండ పట్టణ కేంద్రంలోని హనుమాన్ బజార్‌లోని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఉన్న ప్రభుత్వ భూమి సుమారుగా 180 గజాల స్థలం ఉంది. రోడ్డు నుండి దక్షిణ పడమర జంపాల శ్రీనివాస్, తూర్పు సీసీ రోడ్డు ఉత్తరం, సీసీ రోడ్డు హద్దులు ఉన్నాయి. అట్టి ప్రభుత్వ భూమికి హద్దుల ప్రకారం గతంలో తాజా మాజీ సర్పంచ్ సొంటిరెడ్డి యమున రంజిత్‌రెడ్డి, వి దివంగత మాజీ వైస్ ఎంపిపి రామారపు పుండరీకం అట్టి ప్రభుత్వ భూమికి ప్రభుత్వ భూమి అని బోర్డు పెట్టిస్తూ ఫెన్సింగ్ నాటించారు. కానీ అట్టి పెన్సింగ్, బోర్డును ఏడాది క్రితం యాదవ సంఘానికి చెందిన పలువురు తొలగించి ఎత్తుకెల్లిన ఆనవాళ్లు ఉన్నాయి. ఈ ప్రభుత్వ భూమిని ఆనుకొని ఉన్న జంపాల శ్రీనివాస్ తండ్రి యాకయ్యకు చెందిన 76 గజాల స్థలం మాత్రమే మరో ద్దరికి అమగా వారి నుండి యాదవ సంఘానికి చెందిన కొందరు 76 గజాలు మాత్రమే కొనుక్కొని దీన్ని వెంబడి ఉన్న ప్రభుత్వ భూమిని కలుపుకొని 130 గజాలుగా రిజిస్ట్రేషన్ చేసుకొని అట్ట మొత్తం ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వ భూమిని అధికారులు కాపాడి గ్రామపంచాయతీ ఆధీనంలో వచ్చేలా అధికారులు చర్యలు తీసుకొని పెన్సింగ్ జాలి ఏర్పాటు చేసి కాపాడాలని కాలనీవాసులు ఎస్.సారమ్మ, గంధం రాజు, సతీష్, వినయ్, వెంకటేశ్వర్లు, శ్రీను, ఈ.రాజు, అశోక్ తదితరులు కోరారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మహిళలకు ఆర్థిక భరోసా

## -మహిళా అధ్యక్షురాలు పద్మ

చెన్నారావుపేట, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త



గత ప్రభుత్వాల కంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ఆర్థిక భరోసా లభిస్తుందని మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బండి పద్మ అన్నారు. మండల కేంద్రం చెన్నారావుపేటలో ఆదివారం మహిళలచే కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మహాలక్ష్మి, గృహజ్యోతి, గృహలక్ష్మి వంటివి అమలయ్యాయన్నారు. త్వరలోనే దసరా కనుకగా ఇందిరమ్మ ఇండ్లతో పాటు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు వస్తాయన్నారు. మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, మాజీ ఎంపిటిసిలు దోని కమలమ్మ, బాదావత్ వీరు, లావుడ్య వెంకన్న, చెక్క రమ, హంస మల్లికాంబ, రేణుక, సునీత, రాధిక తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారున్ని పరామర్శించిన టప్ సభ్యులు

నల్లబెల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త



మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు రచయిత కవి ఉపాధ్యాయుడు కందుల గోవర్ధన్‌ను ప్రమాదవశాత్తు కాలు విరగడంతో ఆయనను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకుడు ఆకుల సాంబరావు జిల్లా అధ్యక్షుడు నందగిరి రజినీకాంత్, నల్లబెల్లి మండల అధ్యక్షుడు తంగెళ్ల భాస్కర్ తెలంగాణ ఉద్యమ ఆకలి కేకల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు బొట్ల పవన్‌ను ఆదివారం పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమ కాలంలో ప్రత్యేకతను చాటుకునే విధంగా అనేక రకాల కార్యక్రమాలు చేపట్టిన బృందంలో గోవర్ధన్ సార్ పాలు పంచుకొని ఎగిసిపడే సముద్ర కెరటంలా తమకు సహాయ సహకారాలు అందించాడని వారు గుర్తు చేయడంతో పాటు గతంలో జరిగిన అనేక అద్భుత గట్టాలను గోవర్ధన్ సార్‌తో టప్ బృందం గుర్తు చేసుకున్నారు. అనంతరం గోవర్ధన్‌సార్ త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

# గ్రామాల్లో వీధి లేట్లు ఏర్పాటు చేయాలి

దుగ్గొండి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

గ్రామాల్లో వీది లేట్లను ఏర్పాటు చేసి సౌకర్యాలను కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో ఆదివారం సిపిఎం గ్రామశాఖ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేసి సంవత్సరం గడుస్తున్నా సైడుబర్మలు పోయాలన్నారు. గ్రామంలో వీధి లైట్లు రాకపోవడంతో అందకారంగా ఉందన్నారు. వెంటనే స్పందించి వీధిలైట్లు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు విఫలం అయ్యారన్నారు. ప్రజలకు ఇచ్చిన పంట రుణాలను రెండు లక్షల వరకు వెంటనే మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. గ్యాస్ సబ్సిడీ రూ.500 అమలు చేయాలన్నారు. వ్యవసాయ కూలీలకు హామి ఇచ్చిన సంవత్సరానికి 12వేల రూపాయలు ఇవ్వాలన్నారు. పునాస సీజన్ పూర్తి కావస్తున్న ఇప్పటి వరకు రైతు భరోసా ప్రారంభం కాలేదని వెంటనే రైతులకు హామి ఇచ్చిన విధంగా ఎకరానికి 15వేల రూపాయలు రైతు భరోసా ఇవ్వాలన్నారు. కౌలు రైతులకు కూడా గ్రామ సభ నిర్వహించి రైతు భరోసా అందించాలన్నారు. నిరుపేదలకు ఇండ్ల స్థలాలతో పాటు నిర్మాణం చేపట్టి వెంటనే ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు భూక్య సమ్మయ్య, నాయకులు దొనపాటి సంజీవరెడ్డి, బోల్ల సాంబయ్య, అక్కపెల్లి సుధాకర్, నల్లగొండ మొగిళి, గిన్నె సాంబయ్య, జట్టబోయిన జనయ్య, శివరాత్రి సాంబయ్య, నల్లగొండ కోటి, మొగిళి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నప్పటినుంచే ఆధ్యాత్మికత అలవర్చుకోవాలి

బచ్చన్నపేట, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :

శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారి దివ్య ఆశీస్సులతో ఆదివారం త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథములు జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం ఆలీంపూర్ గ్రామంలో పరిచయం చేయడం జరిగింది. చిన్నప్పటి నుంచే ఆధ్యాత్మికత అలవర్చుకోవాలని, భగవద్గీత చదివి అందులో సారాంశాన్ని అర్థం చేసుకొని ధర్మబద్ధమైన జీవితం సాగించాలని శ్రీకృష్ణ భగవానుడు స్వయంగా పరమాత్మ అంశయే భూమి మీద పుట్టి ఈ జగత్తుకు తన సందేశాన్ని భగవద్గీత ద్వారా తెలిపారు. అటువంటి పరమ పవిత్రమైన భగవద్గీతను మన జీవితాల్లోకి ఆహ్వానించి ప్రతీ ఇంటిలో ఉంచుకొని చదివి జీవితంలో ఆచరించాలని ముఖ్యమైన యోగములు చేస్తూ మోక్షం పొందుటకు ప్రయత్నం చేయాలని తెలిపారు. నేటి కాలంలో మానవుడు ప్రపంచ కార్యక్రమాల్లో మునిగి తేలుతూ దైవాన్ని మరిచిపోతున్నాడని నిరంతరం ఆశతో కూడినటువంటి గుణాల చేత చిక్కి డబ్బు సంపాదన వెంట పరిగెడుతూ దైవము చెప్పిన విషయాన్ని మరిచిపోయి దైవధ్యాస మరిచిపోయి అనేక పాపకార్యములు చేస్తున్నారని అటువంటివారు తప్పకుండా భగవద్గీత చదివి ఆత్మజ్ఞానము తెలుసుకోవాలని కోరారు. జ్ఞానవేదిక భువనగిరి, చేర్యాల, జనగామ, తొర్రూరు కమిటీ సభ్యులు దేవేందర్, లతా, పంచాక్షరి, లావణ్య, రామరాజు, కవిత, శంకరయ్య, ఉపేందర్, లక్ష్మీనారాయణ, మధుకర్, కోటి, లింగస్వామి, రమాదేవి, శ్రీజ, ధనలక్ష్మీ, శివరామకృష్ణ, సుకన్య, రామకృష్ణ, సూరజ్, జయమ్మ, రాజేశ్వరి, భావన, యాదగిరి, మహేందర్ పాల్గొన్నారు.

# పురుషోత్తం రెడ్డి పార్థివదేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కౌశిక్.. శాలిని





**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** అనారోగ్యంతో హైద్రాబాద్‌లో మృతి చెందిన రాష్ట్ర సివిల్ సప్లై శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి ఆదివారం మృతి చెందడంతో ఆ కుటుంబానికి బంధువైన హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, ఆయన సతీమణి శాలినిరెడ్డిలు కడసారి చూపు కోసం ఆదివారం హైద్రాబాద్‌లోని ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఇంటికి వెళ్లి ఆయన పార్థివదేహాంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మా అతిపెద్ద ఉమ్మడి కుటుంబంలో మా పెద్దనాన్న పురుషోత్తం రెడ్డి కుటుంబంలోని సభ్యులందరిని ఎప్పుడు మంచి చెడులపై మందలించేవాడని, అందరికి తగిన సూచనలు చేసే వాడని, ఆయన మృతి మా అన్న ఉత్తమ్ కుమార్‌రెడ్డితో పాటు మా అందరికి తీరనిలోటని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి విచారం వ్యక్తం చేసారు. ఆయన మృతితో అన్నయ్య ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని, మా పెద్దమ్మతో పాటు అందరికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసినట్లు తెలిపారు. కౌశిక్‌రెడ్డితో పాటు బిఆర్ఎస్ నేతలు తన్నీరు హరీష్‌రావు, సబిత ఇంద్రారెడ్డి, ప్రకాష్‌లతో పాటు పలువురు సీనియర్ నాయకులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో ఉన్నారు.

# రెండు ఎలక్ట్రికల్ బస్సులు మంజూరు చేయాలి





జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల నియోజకవర్గానికి రెండు ఎలక్ట్రికల్ ఆర్టీసి బస్సులు మంజూరు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కోరారు.తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్‌లో కాలుష్య రహిత,ఎలక్ట్రిక్ బస్‌లను ప్రారంభించిన బిసి సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంపిగా ఉండి పార్లమెంట్ సాక్షిగా పోరాటం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్,రాష్ట్రంలో ఆర్‌టిసి తిరిగి గాడిన పట్టె విధంగా ఆలోచనలు ఉన్నాయి.కాలుష్య రహిత,ఎలక్ట్రిక్ బస్‌లు ప్రారంభించుకోవడం చాలా ఆనందంగా ఉందని,జగిత్యాల నియోజకవర్గానికి సైతం కడెం నుండి రాయికల్ మీదుగా జగిత్యాల,జగిత్యాల నుండి కరీంనగర్ హైదరాబాద్‌కి రెండు బస్‌లు మంజూరు చేయాలని ఈ సందర్భంగా మంత్రిని కోరారు ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు,మేడిపల్లి సత్యం,సత్యనారాయణ,ఆర్‌టిసియండి సజ్జనార్,కలెక్టర్ పమేలా సత్పాతి,మేయర్ సునీల్‌రావు,అదనపు కలెక్టర్,కమిషనర్,ఆర్‌టిసి సిబ్బంది ప్రజా ప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత

**- నేరాల నియంత్రణకే సిసిపి - గోదావరిఖని టూటౌన్ సిఐ ప్రసాద రావు**



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యతని గోదావరిఖని టూటౌన్ సిఐ ప్రసాద రావు అన్నారు. గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధి వీర్లపల్లి గ్రామంలో రామగుండం సిపి ఎం.శ్రీనివాస్ ఆదేశాల మేరకు గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్ పర్యవేక్షణలో గోదావరిఖని టూటౌన్ సిఐ ఇన్‌స్పెక్టర్ ప్రసాద రావు ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యకమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండ్లలో సోదాలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో కొత్త వ్యక్తులు, నేరస్తులు, షెల్టర్ తీసుకొని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదని, యువత చెడు అలవాట్లకు గంజాయి, మద్యం, డ్రగ్స్‌లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలున్న తమ దృష్టికి తీసుకు రావాలని సూచించారు. సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, ఆత్మహత్యలు, లైంగిక వేధింపులు, గంజాయి వంటి సమాజాన్ని పట్టి పీడిస్తున్న దురాచారాలపై వివిధచట్టాలపై ప్రజలను చైతన్యం చేస్తూ షీ టీమ్, డయల్ 100 గురించి అవగాహణ కల్పించారు. యువత గంజాయి, డ్రగ్స్ లాంటి వాటికి బానిసలు కావద్దని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టూటౌన్ సిఐ ప్రసాద రావు, టూటౌన్ సిఐ 2 లింగమూర్తి, ఎస్ఐలు వెంకటేశ్వర్, ఫరీద్, అహ్మదుల్లా, కమాన్‌పూర్ ఎస్ఐ ప్రసాద్, గోదావరిఖని వన్‌టౌన్ ఎస్ఐలు శ్రీనివాస్, భూమేష్, సిబ్బంది ఉన్నారు.

# రైతు ఐక్యవేదిక అధ్యక్షులుగా తిరుపతియాదవ్

**మేడిపల్లి, ప్రభాతవార్త**

మేడపల్లి మండల రైతు ఐక్యవేదిక మండలాధ్యక్షునిగా మండలంలోని దమ్మన్నపేట్ గ్రామానికి చెందిన చిలివేరి తిరుపతియాదవ్ నియమించినట్లు జగిత్యాల రైతు ఐక్యవేదిక అధ్యక్షులు నల్ల రమేష్‌రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిందిగా తిరుపతియాదవ్ సూచించారు. నూతన నియామకం పట్ల రైతు ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మిట్టపల్లి తిరుపతిరెడ్డి, జిల్లా రైతు ఐక్యవేదిక నాయకులు వేముల కర్ణాకర్, మండలానికి చెందిన పలువురు నాయకులు హర్షం వేశారు.



## చెరువు కాంట్రాక్టర్
# బోటు నిర్లక్ష్యంతో, యువకుడి మృతి

**నీటిలో బోటులో విహారం చేసిన అయిదుగురు యువకులు**
**బోటును సెక్యురిటీ లేకుండా వదిలి వేయడంతోనే ప్రమాదం**



**చిగురుమామిడి, ప్రభాత వార్త:** చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామ ఊర చెరువులో బోటు బోల్తా వడిన ఘటనలో నీట మునిగి యువకుడు చనిపోయిన సంఘటనతో గ్రామంలో విషాద చాయలు అలుముకు న్నాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన అయిదుగురు యువకులు ఆదివారం రోజున సరదాగా చెరువు కాంట్రాక్టర్ సమీపంలో వదిలిపెట్టిన బోటుపై విహారం చేయటానికి చెరువులోకి వెళ్ళారు. ఇటు వైపు నుండి క్షేమంగానే వెళ్ళిన యువకులు అటు వైపు నుండి తిరిగి ఒడ్డుకు చేరుకునే క్రమంలో బోటు ఒక్కసారిగా అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో యువకులు నీటిలో పడి మునిగి పోయారు. ఒడ్డుకు చెరువలో ఉన్న చెరువు కాంట్రాక్టర్ కావలాగా ఉంచిన కనుకయ్య అనే వ్యక్తి నీట మునిగిన యువకులను చూసి వెంటనే నాగరాజు అనే వ్యక్తి సాయం కాపాడే ప్రయత్నం చేశారు. నలుగురు యువకులను ఒడ్డుకు తీసుకు వచ్చి మరో యువకుడి కోసం చెరువులో గాలించగా నీటిలో మునిగి ఉన్న యువకుడైన కయ్యం నరేందర్ (19)ను పట్టుకొని ఒడ్డుకు తీసుకు వచ్చి ఆసుపత్రికి పంపించిన కొద్ది సమయంలోనే నరేందర్ చనిపోయినట్లు అసుపత్రికి తరలించిన స్థానికులు తెలిపారు. నలుగురు యువకులు మాత్రం క్షేమంగా ఉండగా కయ్యం నరేందర్ అనే యువకుడు మాత్రం చనిపోయాడు. చెరువులోని చేపల విక్రయం కోసం లీజుకు తీసుకున్న కాంట్రాక్టర్ రోజు వారి చెరువులో చేపలకు ఆహారం వేయటానికి ఉపయోగించే బోటును నిర్లక్ష్యంగా అక్కడనే ఎటువంటి సెక్యురిటీ పాటించకుండా వదిలి వేయడంతో యువకులు అట్టి బోటును విహారం కోసం ఉపయోగించడం వల్లనే తమ కుమారుడు చనిపోయాడని మృతుడి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. గత కొద్ది రోజుల నుండి గ్రామంలోని యువకులు ఇదే బోటులో నిత్యం విహారం చేయటానికి ఉపయోగించుకుంటున్నా ఎవరు పట్టించుకున్న దాఖలాలు లేవని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై బండి రాజేష్ ప్రమాద ఘటనకు సంబంధించిన వివరాలు ఆరా తీస్తున్నారు. సంఘటనకు బాద్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై అన్నారు.

# రైల్వేస్టేషన్‌లో పరిసరాల పరిశుభ్రత

**కోరుట్ల, ప్రభాతవార్త**

కోరుట్ల మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని సుమారు 35మంది యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రైల్వే స్టేషన్‌తో పాటూ పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ తిరుపతి మాట్లాడుతూ పట్టణంలోని యువత, స్వచ్ఛంద సేవా సంఘాలు స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో పాలో ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సానిటరీ ఇన్స్‌పెక్టర్ అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ గోనెల మహేష్, ప్రధానోపాధ్యాయులు, యువకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

